Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 02, 2024 | సంపుటి - 20 | సంచిక 37 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

**ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే**

**బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు**

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. 2లో


విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

ది క్రైమ్ న్యూస్


రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


# ఒక్క అంగుళం భూమిని వదులుకోం


## సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం

### అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ



భారత్-చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీ : "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నా లకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన" అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. "నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు" అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు 2లో



# అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం

## మాది చేతల ప్రభుత్వం

### బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాం

### రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి నా బాధ్యతని దీని కోసం అవకాశాన్ని బట్టి ప్రత్యేక నిధులు కెటాయించడానికి ప్రయత్నం చేస్తానని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు.శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు.**

బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):

కుల గణన ద్వారా ఈ రాష్ట్రం లోని బలహీన వర్గాల ప్రజలను విద్యా, ఉద్యోగ రంగాలతో పాటుగా రాజకీయంగా వారికి జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటా దక్కుతుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన పది నెలల కాలంలో అనేక సంక్షేమ కార్య క్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2లో

# మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

### గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే

### మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. మిగతా 2లో

# భారీగా పెరిగిన ఆదాయం..

### భారత్‌లో మరో నాలుగు స్టోర్లు

### యాపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్

న్యూఢిల్లీ : భారత్‌లో యాపిల్ ఐఫోన్ల విక్రయాలు ఊపందుకున్నాయి. ముంబై, ఢిల్లీలో ఉన్న రెండు స్టోర్ల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీకి ఐఫోన్ విక్రయాల ద్వారా భారత్ నుంచి వస్తోన్న ఆదాయం గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా ఐఫోన్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే మరో నాలుగు స్టోర్లను ప్రారంభించనున్నట్లు సంస్థ సీఈవో టిమ్ కుక్ తాజాగా ప్రకటించారు. మిగతా 2లో

# జార్ఖండ్‌లో పొత్తులే కీలకం

**గిరిజన రాష్ట్రంలో పట్టు కోసం పోరాటం**

**కాంగ్రెస్ కూటమితో పటిష్టంగా జెఎంఎం**

**మరోమారు అధికారం కోసం బిజెపి యత్నం**

మిగతావి 2లో

# కులగణను పక్కాగా నిర్వహిస్తాం


## తప్పడు సమాచారం ఇస్తే చర్యలు

**కులం పేరు తప్పగా నమోదు చేస్తే క్రిమినల్ కేసులు**

**కులగణను సాఫీగా సాగేలా అందరూ సహకరించాలి**

**కెసిఆర్ హయాం నాటి సకలజనుల సర్వే ఏమయ్యిందో**

**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వెల్లడి**



కరీంనగర్ : రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరీంగర్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిరంజన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే 2లో

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

### రైతులను నట్టే ముంచి ..డైవర్షన్ పాలిటిక్స్

### వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన

### అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్



హైదరాబాద్ : ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. 2లో

## ఏం ఉద్ధరించారని

# పాదయాత్ర

### కెటిఆర్ ప్రకటనపై మండిపడ్డ బండి



కరీంనగర్ : ఏం ఉద్దరించారని పాదయాత్ర చేస్తారంటూ కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని నిలదీసారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించగా... ఈ వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండి పడ్డారు. బండి సంజయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. 'మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్.

మిగతా 2లో

# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

# జార్ఖండ్‌లో పొత్తులే కీలకం

రాంచీ : ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న జార్ఖండ్‌లో ఇప్పుడు పాలక జెఎంఎం సహకారం లేకుండా ఏమీ చేయలేని స్థితిలోకి కాంగ్రెస్ పార్టీ వెళ్లిపోయింది. సర్ఫరాజ్ అహ్మద్, సుబోధ్ కాంత్ సహాయ్, ఫుర్కాన్ అన్సారీ, రాజేందర్ సింగ్, చంద్రశేఖర్ దూబే వంటి నాయకులతో కలకలలాడిన కాంగ్రెస్ ఇప్పుడు బలం తగ్గిఉంది. పొత్తులు ఫలించడం, సంక్షేమ పథకాలు సానుకూలించడంతోపాటు సోరెన్ అరెస్టుతో రాష్ట్రంలో వ్యక్తమైన సానుభూతి పాలక 'జెఎంఎం', 'ఇండియా' కూటమికి కలసి వస్తోందని భావిస్తున్నారు. బిజెపికి బయపడి, పార్టీ మార్పిళ్ల నుంచి కాపాడుకోవడానికి సిఎం తమ ఎంఎల్‌ఎలను రెండు మార్లు ఛత్తీస్‌గఢ్‌లో క్యాంపుల్లో పెట్టాల్సి వచ్చింది. ఇకపోతే 2019లో చేజారిన జార్ఖండ్‌ను తిరిగి పొందడానికి బిజెపి ఆదివాసీల మనసు గెలిచే సకల యత్నాలూ చేస్తోంది. జెఎంఎం బలంపై గట్టిగా దెబ్బకొట్టాలనే పట్టుదలతో పని చేస్తోంది. చేసిన తప్పును సరిదిద్దుకుంటున్న భావన జార్ఖండ్ ప్రజల్లోకి వెళ్లేలా, బిజెపి గెలిస్తేఊ డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాగుతుందని ప్రచారంలో చెబుతున్నారు. ఆదివాసీయేతర నాయకుడు రఘుబర్దాస్‌ని ముఖ్యమంత్రి చేసి ఆదివాసీల కోపానికి కారణమైనట్టు పార్టీ నాయకత్వం గ్రహించింది. అలాగే హేమంత్ సోరెన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థల కేసు, అరెస్టుతో అది మరింతగా బలపడి, బిజెపి ఆదివాసీలకు వ్యతిరేకం అన్న భావన కలిగింది. అయితే ముర్మును రాష్ట్రపతిని చేయడం కొంత కలసి వస్తోంది. జార్ఖండ్‌లో ఏ కూటమినైనా.. అంతిమంగా పొత్తులే గట్టెక్కించాలి. ఏ ఒక్కరూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల ప్రజామద్దతు కూడగట్టే స్థితిలో లేరు. పొత్తుల్లో గెలిచి ప్రభుత్వాలు ఏర్పరచడం, విడిగా పోటీ చేసినపుడు ఓడి విపక్షంలో కూర్చోవడం.. ఈ అనుభవం ఇటు బిజెపి, అటు జెఎంఎం ఇద్దరికీ ఉంది. అందుకే పొత్తుల్ని ఖరారు చేసుకొని కూటమిగానే బరిలో దిగుతున్నారు. 81 స్థానాలున్న రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ నంబర్ 41. పార్టీల మధ్య పొత్తుతో పాటు సామాజిక సమీకరణాలపైన దృష్టిపెట్టి, గెలుపే లక్ష్యం చేసుకుంటున్నారు. 2014లో విడిగా పోటీచేసి 25స్థానాలు గెలిచిన జెఎంఎం, కాంగ్రెస్‌లు 2019 ఎన్నికల్లో కలిసి పోటీచేసి 47 స్థానాలు గెలిచి, ప్రభుత్వం ఏర్పరిచారు. 2014లో ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు)తో పొత్తు పెట్టుకొని 42 సీట్లు నెగ్గిన బిజెపి, 2019లో పొత్తులు బెడిసి 25 సీట్లకు పరిమితమైంది. ప్రభుత్వం పోయింది. 16శాతం జనాభాగా ఉన్న కుర్మీ మహతోల్లో పట్టున్న ఎజెఎస్‌యు కనీసం 14 అసెంబ్లీ సీట్లలో ప్రభావం చూపుతుంది. రాష్ట్రంలోని 7 జిల్లాలు, 20 సీట్లలో ప్రభావం గల ముస్లింలు సుమారు 15 శాతంగా ఉన్నారు. ఒబిసి జనాభా 46శాతం ఉంది. అందుకే, బిజెపి(68), ఎజెఎస్‌యు(10), జెడి(యు)(2), ఎల్‌జెపి(1) కలిసి పోటీ చేయాలని సయోధ్యతో ఉన్నాయి. 'ఇండియా' కూటమిలోనూ సీట్ల పంపకాలు జరిగినా.. మూడు స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థులే పరస్పరం పోటీలో ఉండే పరిస్థితి తలెత్తింది. జెఎంఎం (43), కాంగ్రెస్ (30), రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి)(5), సిపిఐ-ఎంఎల్ (3) పార్టీలు కలిసి మొత్తం 81 స్థానాల్లో పోటీ చేయాలనుకున్నారు. కానీ, కాంగ్రెస్‌కు కేటాయించిన రెండు సీట్లలో ఆర్‌జెడి, సిపిఐ-ఎంఎల్‌కు కేటాయించిన ఒక చోట కాంగ్రెస్.. పొత్తులకు విరుద్ధంగా పోటీలో దిగుతున్నాయి. ఇన్ని సంక్లిష్టతల మధ్య జార్ఖండ్ గెలుపు ఎవరిని వరించనున్నదో నవంబరు 23 న తేలనుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో 14లో 9 సీట్లు ఎన్‌డియే కూటమి గెలిచినప్పటికీ, 5 ఎస్‌టి రిజర్వుడు సీట్లలోనూ ఓడిపోయింది. అందుకే, ఈసారి గెలిస్తే ఆదివాసీయే ముఖ్యమంత్రి అనే సంకేతాలు ఇవ్వడానికి బిజెపి నాయకత్వం యత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయినా.. కొందరు ఆదివాసీ ముఖ్యనేతలను అసెంబ్లీ బరిలోకి దింపుతోంది. గీతాకోడ , సీతాసోరెన్ , అర్జున్ ముండా, చాంపయ్ సోరెన్ , జెఎంఎం మాజీ ఎంఎల్‌ఎ లోబిన్ ఎంబ్రామ్ వంటి వారు రంగంలో ఉన్నారు. ఆదివాసీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో 10, 12 అసెంబ్లీ సీట్లయినా గెలవాలనేది బిజెపి పట్టుదలగా కనిపిస్తోంది. పార్టీలోకి సరయురాయ్ తిరిగి రావడం కలిసొచ్చే అంశమని నాయకత్వం భావిస్తోంది. ఇదే అదనుగా కాంగ్రెస్ కూడా ఎదురుదాడి ప్రచారం చేస్తోంది. బిజెపి గిరిజన, ఆదివాసీ వ్యతిరేకి అనీ ప్రచారం చేస్తోంది. సిఎం హేమంత్ సోరెన్ అరెస్టయి జైల్లో ఉన్న సమయంలో ఆయన సతీమణి కల్పనా సోరెన్ విస్తృతంగా జనంలో తిరిగి కేంద్రానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. బొగ్గు రాయల్టీలు ఇవ్వకుండా, రాష్ట్రంపై వివక్ష చూపుతూ కేంద్రం సహకరించక పోవడమేకాక, ఆర్థికంగా జార్ఖండ్‌ను దెబ్బకొట్టే కుట్రలు చేస్తోందనీ చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లింది. మయ్యా సమ్మాన్ యోజనతో పాటు రూ. 3584 కోట్ల మేర విద్యుత్ బిల్లుల మాఫీ, రూ.400 కోట్ల మేర రైతు వ్యవసాయ రుణ మాఫీ, డిసెంబర్ నుంచి స్టయిఫెండ్‌ను రూ.2500కి పెంచుతామన్న హామీతో ప్రజల్లో సానుకూలత పెరిగిందని భావిస్తున్నారు. కాంగ్రెస్, జెఎంఎం నుంచి ఎన్నికల ముందు బిజెపిలోకి వెళ్లిన పలువురు నేతలు తిరిగి రావడాన్ని ఓ సానుకూలాంశంగా 'ఇండియా' వర్గాలు భావిస్తున్నాయి.

# కమర్షియల్ సిలిండర్ల ధరలు పెంపు

న్యూఢిల్లీ : గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీపావళి మరుసటి రోజునే ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచాయి. నవంబర్ 1 నుంచి 19 కిలో కమర్షియల్ ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతున్నట్లు ప్రకటన చేశాయి. దీంతో ఇప్పుడు మరింత భారం పడనుంది. ఒక్కో సిలిండర్ పై రూ. 62 పెంచుతున్నట్లు ఆయిల్ కంపెనీలు ప్రకటించాయి. దీంతో ఒక్కో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ 1802లకు చేరింది. అయితే 14.2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడం కొంత ఊరటనిచ్చింది.

# అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం



మాది చేతల ప్రభుత్వమని అందుకే అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు...

**వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపండి**

తోటకూర వజ్రేష్ యాదవ్ : బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు పదివేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో దళిత కుటుంబాలకు చెందిన భూములను అభివృద్ధి చేసి వారికి న్యాయం చేయాలని కోరారు.స్పందించిన మంత్రి త్వరలోనే న్యాయపరమైన అంశాలపై చర్చించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ద శరత్ చంద్రారెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చింది. అయితే, గ్యారెంటీల పేరుతో ఆకర్షించి ఓట్లు వేయించుకున్న ఆ పార్టీ ఇప్పుడు ఉచిత పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన నెల రోజులకే ఆడంబరంగా ప్రారంభించిన ఉచిత బస్సు పథకానికి ఏడాదిన్నరకే మంగళం పాడేందుకు సిద్ధమైంది. ఈ పథకాన్ని నిలిపేసేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో సైతం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో హస్తం పార్టీ విఫలమవుతోందని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీలపై కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజిబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 'పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకి మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు. నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని చెప్పారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు. కానీ మూసీ లూటిఫికేషన్‌కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ది అవినీతి స్కాం అవుతుంది. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది. ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదు. కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్ధయగా దోచుకున్నదని కెటీఆర్ దుయ్యబటటారు.

# భారీగా పెరిగిన ఆదాయం..

'మొదటి త్రైమాసికంలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించాం. ఢిల్లీ, ముంబైలో ఈ అవుట్‌లెట్లను ఏర్పాటు చేశాం. త్వరలోనే భారత్ కస్టమర్లకు నాలుగు కొత్త స్టోర్‌లను తీసుకురాబోతున్నాం' అని యాపిల్ సీఈవో వెల్లడించారు. కాగా, కొత్త స్టోర్లను ఏయే నగరాల్లో ప్రారంభిస్తారన్న విషయాన్ని మాత్రం టిమ్ కుక్ వెల్లడించలేదు. అయితే, పుణె, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలలో కొత్త స్టోర్లను నెలకొల్పనున్నట్లు యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డియర్‌డ్రి ఓబ్రియాన్ ఇటీవలే తెలిపిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం భారత్‌లో రెండు యాపిల్ స్టోర్లు మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. ఒకటి ముంబైలోని బీకేసీలో ఉండగా.. మరొకటి ఢిల్లీలోని సాకేత్‌లో ఉంది. వీటిని 2023లో యాపిల్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను యాపిల్ తాజాగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఐఫోన్ విక్రయాలు భారీగా పెరిగి ప్రపంచ రికార్డులను నెలకొల్పినట్లు సీఈవో టిమ్ కుక్ ఈ సందర్భంగా తెలిపారు. కంపెనీ రెవెన్యూ గతంలో కంటే 6 శాతం పెరిగి 94.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.9 లక్షల కోట్లుకు చేరినట్లు తెలిపారు. 'యాపిల్ తాజా త్రైమాసిక ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భారీగా ఐఫోన్ అమ్మకాలు జరిగాయి. యూఎస్, యూరప్, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, బ్రిటన్, కొరియా సహా పలు దేశాల్లో రికార్డు స్థాయిలో ఆదాయం అర్జించింది. ప్రత్యేకించి భారతదేశంలో యాపిల్ ఐఫోన్ సేల్స్ గరిష్ఠాలను చేరుకున్నాయి. భారత్ నుంచి వచ్చే ఆదాయం సరికొత్త రికార్డును నెలకొల్పింది' అని టిమ్ కుక్ వెల్లడించారు.

# ఏం ఉద్ధరించారని పాదయాత్ర

కేటీఆర్‌ను జనం ఛీధరించుకుంటున్నారు' అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్‌కుఉందా అని కూడా ప్రశ్నించారు. రైతుభరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. బిజెపి ఈ ప్రకటనపై ఘాటుగానే స్పందిచింది.

# ఒక్క అంగుళం భూమిని వదులుకోం

పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## కులగణను పక్కాగా నిర్వహిస్తాం

ఎక్కడ ఉందో తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. కానీ తాము అలాంటి తప్పు ముమ్మాటికి చేయమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. 'జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నామని ఇప్పటిదాకా చెప్పుకొంటున్నాం. అది నిరూపించుకునేందుకు ఈ సర్వే కీలకం. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా మా దృష్టికి వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం. కులగణన జరుగుతున్న సమయంలో కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. న్యాయస్థానం పట్ల గౌరవం ఉంది. కోర్టు సూచించినట్టే ముందుకు వెళ్తాం. న్యాయనిపుణల సలహా మేరకు ఈనెల 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తాం. ప్రజాభిప్రాయ సేకరణలో చాలా రకాల విజ్ఞప్తులు వస్తున్నాయి. కొన్ని కులాల పేర్లు ఎప్పుడూ విననివి కూడా మా దృష్టికి వస్తున్నాయి. రిజర్వేషన్ల పక్రియ సజావుగా సాగేలా అందరు సహకరించాలి. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్లు కూడా ఉన్నాయని నిరంజన్ తెలిపారు. కులగణన ద్వారా అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. కులగణన ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ జరిగేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ కమిషన్ ముందు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ప్రజలుకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అయితే సరైన నివేదిక ఇవ్వకపోతే ఆ కులమే తీవ్రంగా నష్ట పోతుందని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. అలాగే కులగణన నేపథ్యంలో బీసీ కమిషన్‌కు ఆటంకాలు కలిగించ వద్దని ప్రజలకు తెలిపారు. ఈ అంశంపై కొందరు భవిష్యత్‌లో కోర్టుకు కూడా వెళ్లే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఎక్కడ తప్పు జరగకుండా.. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా జాగ్రత్త పడుతున్నామన్నారు. అయితే బీసీ కమిషన్ ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని ఆయన కుండ బద్దలు కొట్టారు.ఎవరికీ తాము భయపడమన్నారు. న్యాయస్థానాల పట్ల తమకు గౌరవం ఉందని చెప్పారు. న్యాయస్థానాల ఆదేశాలను తాము తప్పక పాటిస్తామని తెలిపారు. ఈ కులగణనతో బీసీలే కాదు.. ఎవరి లెక్క ఎంతో తెలిసి పోతుందన్నారు. ఇక సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ ఇంకా బీసీ కమిషన్‌కు చేరలేదన్నారు. వివిధ కులాలను వేరే గ్రూపుల్లోకి మార్చాలని పలువురు కోరుతున్నారని.. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి కులగణన చేపట్టనుంది. ఇది నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. అయితే కులగణనపై పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. నవంబర్ నెలాఖరుకు ఈ కులగణన పూర్తి చేసి.. స్థానిక సంస్థలకు వెళ్దామని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. లాగే ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన చేపడతామని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# చందానగర్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందన్న పోలీసులు

హైదరాబాద్ : హైదరాబాద్ శివారు చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. నిందితుడి నుంచి 155 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన కృష్ణారామ్ గురువారం హైదరాబాద్‌కు వచ్చాడు. తనతో పాటు ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకువచ్చి విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారంతో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు లింగంపల్లి గుల్ మోహర్ పార్క్ వద్ద ఇంట్లో తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని చందానగర్ పోలీసులకు అప్పగించారు. నిందితుడు కృష్ణారామ్‌తో పాటు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు. మెయిన్ పెడ్లర్ కృష్ణారామ్‌కు నిందితులు లోదారం రామ్, విక్రమ్ సింగ్, పునిత్, సమీర్ రామ్ సింగ్ డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని చందానగర్ సీఐ పాలవెల్లి తెలిపారు. ఈ కేసులో నిందితులైన సమీర్, లోదా రామ్‌ను చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. ఆ ఇద్దరినీ పీటీ వారెంట్‌తో అదుపులో తీసుకొని విచారిస్తామని చెప్పారు. కృష్ణారామ్ స్నేహితుడు రూపారాం డ్రగ్స్ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు సీఐ వివరించారు.

# రేవంత్ సర్కార్ వచ్చాకే ఆటోడ్రైవర్ల బతుకులు అగం

## - కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్ల జీవనభృతి కల్పించాలి

## - రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ కాంగ్రెస్ సర్కారు వచ్చాకే ఆటోడ్రైవర్ల బతుకులు అగమాయ్యాయాని, వారు జీవించే పరిస్థితి లేకుండా పోయుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఆటో డైవర్ల యూనియన్ జే.ఎ.సి ఛలో హైదరాబాదు మహాధర్నా వాల్ పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమయంలో ప్రతి ఆటో జీవనభృతి కల్పిస్తామని, సంవత్సరానికి 12 వేలు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిందని కానీ అమలుకు నోచుకోలేదన్నారు. 6 గ్యారెంటీల అభయహస్తం పథకంలో మహిళలు ఉచిత బస్సు తో మాకు




జీవనోపాధి కరువైయుందని ఆటోడైవర్లు ఆవేదన చేందుతున్నరని తెలిపారు. ఆటో నడిపితేనే కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఆటో డైవర్లదని వారికి జీవనభృతిని కల్పించాలని ఆటో యూనియన్ జె.ఎ.సి నాయకులు డిమాండ్ చేస్తు 5 వ తేదీన హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమం చేపట్టారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆటో డైవర్లకు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ పెంట రాజేష్ బి.ఆర్.టి.యు ఆటోయూనియన్ రాష్ట్ర కార్యదర్శి నీలరపు రవి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల సురేష్ నాయకులు సదానందం కడార్ల శ్రీధర్ కోర్రి ఓదేలు నామిండ్ల కుమార్ షరీఫ్ తిరుపతి బైరి సంపత్ కొంరయ్య పాల్గొన్నారు.

# గనులపై ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్): సింగరేణి రామగుండం రెండవ డివిజన్ పరిధిలోని ఓసీపీ.3 ప్రాజెక్టు కృషి భవన్, భేష్ వర్క్ షాప్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, సివిల్ డిపార్ట్మెంట్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, జీఎం కార్యాలయం లో గురువారం ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఉదయం ఆయా గనుల వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు యూనియన్ జెండాలను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. 104 సంవత్సరాల క్రితం బొంబాయి నగరంలో లాల లజపతి రాయ్ అధ్యక్షతన 31 - 10 - 1920 న యూనియన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. కలకత్తా నగరంలో జరిగిన 3వ మహాసభలో దేశంలో మొదటి సారి మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తీర్మాణించడం జరిగిందన్నార్. యూనియన్ పుట్టిన నాటి నుండి స్వాతంత్ర్యం వచ్చేవరకు కార్మికులకు అనుకూలమైన పేమెంట్ యాక్ట్, ప్రమాద భీమా యాక్ట్, ట్రేడ్ యూనియన్ యాక్ట్, మినిమం వేజ్ యాక్ట్, ఐడి యాక్ట్, లతో పాటు 18 చట్టాలను సాధించి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 26 చట్టాలను సాధించడం జరిగిందన్నారు. సింగరేణిలో 01 - 05 - 1942 న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను ఏఐటియుసి నాయకత్వాన ఏర్పాటు చేసుకొని కాంట్రాక్టు కార్మిక విధానాన్ని రద్దు చేయించి, కార్మికులందరిని పెర్మనెంట్



చేయించిన ఘనత ఏఐటీయూసీ దేనన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు ప్రకాష్, కె.రాజరత్నం, రవీందర్, అన్నారావు, సాంబాశివరావు, తిరుపతి, టీ.అశోక్ గౌడ్, వి.తిరుపతి రెడ్డి, టీ. కుమారస్వామి, కె.కొమురయ్య, టి.మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చదువుతున్న నిరుపేద విద్యార్థికి కొండ బోలు సురేష్ గారి ఆర్థిక సహాయం



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా పట్టణం బ్రాహ్మణ పల్లి అగ్రహారానికి చెందిన కాంద్ర కిరణ్ అనే విద్యార్థి మెడికల్ ఎంట్రన్స్ లో ర్యాంకు సాధించి కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో సీటు సాధించాడు, ప్రైవేటు కళాశాలలో ఫ్రీ సీటైతే సాధించాడు కానీ హాస్టల్, పుస్తకాలు, ఇతర ఖర్చులు దాతల సహకారం వుంటే తప్ప భరిచే స్థితి లేదు,కిరణ్ పరిస్థితిని తెలుసుకున్న సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు వైరా మండలం లో బీద విద్యార్థుల చదువుల కై విరివిగా సహకరిస్తున్న కొండబోలు సురేష్, వారి అక్క కొండ బోలు లలిత కిరణ్ కు ప్రతి సంవత్సరం రు 15000/- ఇస్తానని పేర్కొని ఈ సంవత్సరం పదిహేను వేల ను ఉపాధ్యాయులు జీవి సూర్యప్రకాష్ రావు (సూర్యం)ద్వారా పంపించారు,ఈ మొత్తాన్ని వైరా లోని సిపిఎస్ పాఠశాల లో(గుట్ట బడి) వైరా మండల అభివృద్ధి అధికారి పి సరస్వతి ,వైరా మండల విద్యాధికారి కొత్త పల్లి వెంకటేశ్వర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు, కిరణ్ కు అందజేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి సరస్వతి మాట్లాడుతూ వైరా ప్రాంతం నుండి చదువుకుంటున్న బీద విద్యార్థులకు, వైరా మండలంలోని ఉన్నత పాఠశాలల 10 వతరతి పబ్లిక్ పరీక్ష ల లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి సురేష్ అందిస్తున్న ఆర్థిక సహకారానికి ధన్యవాదాలు తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసా చారి, ఉపాధ్యాయులు సామాజిక సేవకులు పెనుగొండ ఉపేంద్రరావు లు పాల్గొన్నారు.

## కలెక్టరేటు కార్యాలయ ఆవరణలో పందులు స్వైర విహారం...





**కరీంనగర్ టౌన్, నవంబర్ 1, (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టరేట్ కార్యలయ సముదాయంలో జనం తో హడావిడి తో ఉన్నా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆకస్మాత్ గా పందుల సైన్యం సంచారిస్తున్నాయి. గేట్ దగ్గర భద్రత కరువైయినది, గతంలో శూనకాలు, బర్లు, ఆవులు, రావడం జరిగినాయి. ఇప్పటికైనా కలెక్టర్ రేట్ కార్యాలయ ఆవరణలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన కార్మికుని సన్మానం




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం ఓసీపీ.3 ప్రాజెక్టు సేఫ్టీ డిపార్ట్మెంట్ లో సర్వీస్ కాలం పూర్తిచేసి ఉద్యోగ విరమణ పొందిన మల్లేపల్లి బానయ్య ను తోటి కార్మికులు శుక్రవారం ఘన సన్మానంతో వీడ్కోలు తెలిపారు. ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసి డివిజన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి, ఇతర నాయకులు, తోటి కార్మికులు బాణయ్య దంపతులకు ఘన సన్మానంతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, అవినాష్, బంగారి శ్రీనివాస్, ఉస్మాన్, శ్రీనివాస్, చేరాలు, సత్తు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నవంబర్ 3న ఆదివారం పెద్దపల్లి పట్టణం బంధంపల్లి స్వరూప గార్డెన్లో ఉదయం 11 గంటలకు మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించ తలపెట్టినట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమావేశానికి ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో కాపు సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రామగిరి మండలం అధ్యక్షులు చీటి సందీప్, సికింద్రాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు యువత అధ్యక్షులు బాలకృష్ణ, పూదరి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన దేశిని స్వప్న కోటీ

**జమ్మికుంట నవంబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటీ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో సామాజిక ఆర్థిక రాజకీయ కుల సర్వేకు సంబంధించి శిక్షణ, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ పరిధిలో సర్వే సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, సర్వే షెడ్యూల్ ప్రజలకు ముందస్తుగా అందజేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునేలా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్, రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయులకు సహాయం చేస్తే దేవునికి సేవ చేసినట్లే

### లయన్.డా, సురభి శ్రీధర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** నిస్సహాయులకు సహాయం చేస్తే, దేవునికి సేవ చేసుకున్నట్లే అని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, లయన్. డాక్టర్ సురభి శ్రీధర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని అమ్మ పరివార్ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలోని నిస్సహాయ చిన్నారులకు శ్రీధర్ మేన కోడలు సహస్ర చేతుల మీదుగా టపాకాయలు, స్వీట్లు అందించడం జరిగింది. అనంతరం డా, సురభి శ్రీధర్ మాట్లాడారు. నిస్సహాయులు పిల్లల మధ్య దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆశ్రమంలోని పిల్లలకు గోదావరిఖని గంగానగర్ ఎస్.ఆర్.ఆర్ ఫైర్ వర్క్ నిర్వాహకులు గంప రాజమౌళి పద్మ, వెంకట సాయి, ప్రత్యూష, హాసిని, శ్రీనిక సహకారంతో అమ్మ పరివార్ ఆశ్రమంలో టపాకాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వారికి వి.ఎస్. ఎస్.ఎస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి, ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా సౌకర్యం, ఫ్యాన్ వితరణ..

### - పిల్లలకు, మహిళలకు ఉపయోగపడే పనులు చేసే అవకాశాన్ని నా అదృష్టంగా భావిస్తా..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** బీపీ నాయక్ ఖమ్మం బోనకల్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ ను కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. వితరణగా అందించారు . గత 20 సంవత్సరాలుగా నడుపుతున్న అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఉక్కపోతతో పిల్లలు, ఇక్కడికి వచ్చే గర్భిణీలు, బాలింతలు బాగా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఉందా అని అడిగారు, దీనికి నిర్వాహకులు విద్యుత్ సరఫరా కూడా లేదు చెప్పారు. 48 గంటల్లో మీ అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ తిరుగుతుంది అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే రెండు రోజుల వ్యవధిలో ఆ అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరాతో పాటు, ఫ్యాన్ ను అమర్చి వారికి కానుకగా ఇచ్చారని అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, మహిళలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, సహాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రతిష్టాత్మకంగా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు !

ఈ నెలలోనే పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. అలాగే యూపి, పంజాబ్, వయనాడ్‌లలో ఉప ఎన్నికలు కూడా ఉన్నాయి. ఓ రకంగ చెప్పాలంటే హర్యానా, కాశ్మీర్ ఎన్నికల తరవాత జరుగుతున్న ఈ ఎన్నికలు మోడీకి, రాహుల్‌కు పరీక్ష లాంటివి. అలాగే మహారాష్ట్రలో కూడా ఎన్నికలు బిజెపి కూటమికి సవాల్‌గానే చూడాలి. కాంగ్రెస్ కూటమి అక్కడ బలంగానే ఉంది. ఇకపోతే జార్ఖండ్‌లో కూడా బిజెపి ఎత్తులు వేసి హేమంత్ సోరెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కేసుల్లో జైలుకు తోసింది. తిరిగి బయటకు వచ్చాక కూడా స్థిరంగా పాలన చేసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగ నున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఈఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతో ఉన్నారు. మహారాష్ట్రలోను, విశాల భాతదేశంలోను ప్రజలంతా ఇక్కడి ఎన్నికలపై ఆసక్తిగా చూస్తున్నారు. 'లడ్కీ బహిన్' పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలు పరుస్తున్న 'సంక్షేమ' పథకం గట్టెక్కిస్తుందని నమ్మకంగా ఉన్నారు. సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది. తెలంగాణలో కూడా ఎన్నికల ముందు రెండున్నర వేలు ఆడిబడ్డ ఖాతాలో వేస్తామని ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్రాల్లో లేదా కేంద్రం లో మరోమారు అధికారం కోసం ఎన్నికల ముందు ఇలాంటి హామీలు ఇవ్వడం అన్నది సర్వసాధారణంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే క్విడ్‌ప్రోకో లాంటిదే. తాయిలాలు ప్రకటించడం...ఎన్నికల్లో గెలవడం అన్నది కొత్త పరిభాషగా మారింది. బిజెపి కూడా ఇదే కోవలో ప్రయాణం చేస్తోంది. పేదలకు లేదా మహిళలు, లేదా బడుగు బలహీన వర్గాల ఓట్లను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు. నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం అన్నది ఎన్నికల్లో జరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే తన అధికారం నిలుపుకునేందుకు లడ్కీ బహిన్ పథకం తీసుకుని వచ్చారు. ఇలా ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలకు ఇంచుమించు రూ.3700 కోట్లు వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వ రుణభారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసేందుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయంగా దీనిని చెప్పుకోవాలి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో పాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 ఎంపి సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ కారణంగా ఓటర్ల బృందాలను ఆకట్టుకునే క్రమంలో లడ్కీ బహిన్ పథకాన్ని ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మహిళలు, యువత లక్ష్యంగా లడ్కీ బహిన్, నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న నినాదంతో బిజెపిని ముచ్చెమటలు పోయించింది.ఈ ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో ఇప్పుడు షిండే ప్రభుత్వం నగదు ఆధారిత పథకాలను శాసనసభ ఎన్నికల ప్రధాన ప్రచారాంశంగా చేయడం గమనార్హం. ఇక జార్ఖండ్‌లోనూ ఇండియా కూటమి బాగానే పనిచేస్తోంది. ఇక్కడ సంక్షేమ పథకాల వైపు మొగ్గుతారా? సానుభూతి అంశాలకు పీటవేస్తారా? అన్నది జార్ఖండ్ ఓటర్ల మనోభావాల మీద గెలుపోటములు ఆధారపడ్డాయి. ఇద్దరి అమ్ముల పొదిలోనూ ఈ రెండంశాల విడివిడి అస్త్రాలున్నాయి. 18–50 ఏళ్ల మధ్య వయస్కులైన ప్రతి మహిళకు నెలనెలా వెయ్యి రూపాయలిచ్చే 'మయ్యా సమ్మాన్ యోజన' తో 53 లక్షల మంది లబ్దిదారులు ప్రయోజనం పొందుతున్నారు. దీంతోపాటు 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల మాఫీ వల్ల 40 లక్షల కుటంబాలు, వ్యవసాయ రుణాల మాఫీ వల్ల 1.7 లక్షల కుటుంబాలు తమకు సానుకూలంగా ఉన్నారని, వారే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుంటారని జెఎంఎం, 'ఇండియా' నమ్మకంతో ఉంది. దీనికి ధీటుగా బిజెపి కూడా తాయిలాలను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు కనీస నెలసరి ఆదాయం అందించడం, ఉచిత వంటగ్యాస్, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి, గృహ సదుపాయం.. 'పాంచ్ ప్రాణ్' అమల్లోకి తెస్తామని బిజెపి ప్రచారం చేస్తోంది. ఇవికాకుండా.. బిజెపి ఆదివాసీ వ్యతిరేక పార్టీ అని, అందుకే ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా సిఎం హేమంత్ సోరెన్‌ను అక్రమంగా జైలుపాలు చేసిందని జెఎంఎం ప్రచారం ఉధృతం చేస్తోంది. సరిహద్దుల నుంచి వచ్చే బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్ల స్థానిక ఆదివాసీల ప్రయోజనాలకు తీవ్రభంగం వాటిల్లుతోందని, తాము అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని ఎన్ఆర్‌సి అమలుతో కట్టడిచేస్తామని బిజెపి చెబుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ 'ఇండియా' ఎన్‌డిఎ కూటములుగా ముఖాముఖి తలపడుతున్నాయి. తెలంగాణ లాగానే జార్ఖండ్ కూడా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంది. 2000లో బీహార్ రాష్ట్ర విభజన జరిగి, జార్ఖండ్ ఏర్పడింది. 24 ఏళ్లలో ఇది అయిదో ఎన్నిక. నవంబరు 13, 20 తేదీల్లో రెండు విడతలుగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. నవంబరు 23న ఓట్ల లెక్కింపు. ప్రతి రాష్ట్ర ఎన్నిక లాగానే, జార్ఖండ్ ఎన్నికల్ని కూడా బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి చాంపయ్ సోరన్ తో పాటు పలువురు పేరున్న నాయకుల్ని పార్టీలోకి తిరిగి తెచ్చుకుంది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న అర్జున్ ముండే ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. సోరెన్ లాగే, సంతాలీ అయిన మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని ఏడాది కిందటే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ఈ ముగ్గురే కాకుండా మరో మాజీ ముఖ్యమంత్రి మధు కోడా సేవల్ని కూడా ఉపయోగించు కుంటోంది. రెండు నెలల వ్యవధిలో రెండు మార్లు రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎన్నికల ప్రక్రియ ముగిసే లోపు మరో ఆరేడు సార్లు పర్యటించేలా ప్రచార ప్రణాళిక రచిస్తున్నారు. దానికి తోడు కేంద్ర ఇతర మంత్రులు, పలువురిని ప్రచారంలో మోహరిస్తున్నారు. మొత్తంగా మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడం, జార్ఖండ్‌లో అధికారం దక్కించుకోవడం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. అయితే ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు బిజెపిని వెన్నాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి.

# కరువు మండలాల గుర్తింపులో నిర్లక్ష్యం



### అనేక ప్రాంతాలను విస్మరించారన్న విమర్శలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలే కురిశాయి. నదులు పొంగాయి.. వరదలు బీభత్సం సృష్టించాయి. కృష్ణమ్మ ఇప్పటికీ ఉత్సాహంగా ఉరకలెత్తుతోంది. అయినా పలుచోట్ల ఇంకా వర్షాభావం నెలకొంది. దీంతో పలు కరువు మండలాలను ప్రకటించక తప్పలేదు. ఖరీఫ్ పంట కాలంలో కీలకంగా భావించే జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తీవ్ర వర్షాభావం నెలకొనగా ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. గత ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువు పరిస్థితులుండగా గత వైసిపి సర్కారు 103 మండలాలలనే గుర్తించింది. వైసిపి ప్రభుత్వం తక్కువ మండలాలను ప్రకటించిందని నాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూటమి విమర్శించింది. నేడు అధికారంలోకొచ్చాక గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది. దుర్భిక్షాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకునేందుకు ప్రకటించాల్సిన కరువు మండలాలను తగ్గించింది. రాయలసీమలోని ఐదు జిల్లాల్లో కేవలం 54 మండలాల్లోనే కరువును గుర్తించింది. వాటిలోనూ తీవ్ర స్థాయి, మధ్యస్త స్థాయి అని రెండు కేటగిరీలుగా విభజించింది. కరువు మాన్యువల్ ప్రకారం మండలాలను గుర్తించామని సర్కారు చెబుతున్నా వాస్తవంలో అదేమీ కనిపించట్లేదన్న విమర్శలు ఉన్నాయి. సగటు గణాంకాల ప్రకారం సాధారణ వర్షపాతం నమోదైంది. జిల్లాల సరాసరి కూడా అలాగే ఉంది. నెలల వారిగా, మండలాల వారీగా చూస్తేనే వాస్తవం బోధ పడుతుంది. జూన్‌లో జూన్‌లో 61 మండలాల్లో, జులై 210, ఆగస్టు 196, సెప్టెంబర్ 217 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. జులైలో 58, ఆగస్టు 35, సెప్టెంబర్ 68 మండలాల్లో అత్యల్ప (వర్షపులోటు 60 శాతం పైన) వర్షం నమోదైంది. కానీ ప్రభుత్వం ఈ అంశాలను పరిశీలనలోకి తీసుకోలేదు. జూన్–సెప్టెంబర్ వరకు మూడు మాసాల్లో మొత్తం కురిసిన వర్షపాతాన్ని గుర్తించింది. ఆ ప్రకారం జూన్ చివరికి 61, జూలై చివరికి 38, ఆగస్టు చివరికి 38, సెప్టెంబర్ చివరికి 54 మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్లు పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకే కరువు మండలాలను ప్రకటించినట్లు లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. కరువు మండలాల గుర్తింపునకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వాటిలో ముఖ్యమైన వర్షపాతంను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎపిలో 679 మండలాలుండగా ఖరీఫ్ ముగిసే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 347 మండలాల్లో వర్షాభావం ఉన్నాయని ప్రభుత్వ నివేదికలున్నాయి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కిందికొస్తే బాపట్ల, పల్నాడు మొదలుకొని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ వ్యాప్తంగా డ్రైస్పెల్ మండలాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఖరీఫ్ పంటల సేద్యానికి, తొలకరి వానలకు సాగు చేసిన పంటల ఎదుగుదలకు జులై, ఆగస్టు, సెప్టెంబర్ అత్యంత కీలకం. సరిగ్గా అప్పుడే పలు మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. జులై చివరికి 113 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టు ఆఖరికి 244 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొనగా 234 మండలాల్లో సింగిల్, పది మండలాల్లో డబుల్ డ్రైస్పెల్స్ వచ్చాయి. సెప్టెంబర్ చివరాఖరికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. అప్పటికి 242 మండలాల్లో సింగిల్, 102 డబుల్, మూడు మండలాల్లో ట్రిపుల్ డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. రాయలసీమలో మొత్తం 249 మండలాలుండగా ఖరీప్ చివరాఖరికి 180 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయి. కడప జిల్లాలో మొత్తం 36 మండలాలుండగా జులై నాటికి 19, ఆగస్టు నాటికి 26, సెప్టెంబర్ ఆఖరికి 31 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉండగా ఆ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా ప్రకటించలేదు. ఉదాహ రణకు అనంతపురంలో 27 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉంటే కేవలం 7 ప్రకటించారు. ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పల్నాడు, విజయనగరం, అనకాపల్లిలో డ్రైస్పెల్ మండలాలున్న ప్పప్పటికీ ఒక్క మండలాన్ని కూడా గుర్తించలేదు.

# ఎన్ఆర్ఐలకు అర్థం చెప్పిన మంత్రి లోకేశ్

### లక్షలు పెట్టుకొని ఎన్నికలకు అభినందనీయం

న్యూఢిల్లీ : ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారని అభినందించారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారని మెచ్చుకున్నారు. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయని, ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న తెలువారందరిది అని లోకేశ్ అన్నారు. ఈ మేరకు అమెరికాలో గురువారం మాట్లాడారు. ఎన్నారైలు అంటే ఎంతో నమ్మకమైన భారతీయులు అని మంత్రి నారా లోకేశ్ కొత్త అర్థం చెప్పారు. "అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎంఆర్ఐలు అనే అనుకుంటా. కానీ ఎంఆర్ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా?. అమలాపురంలో ఉన్నానా? అనే డౌట్ వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10 పైసలు సొంతగడ్డకు ఖర్చు పెడుతున్నారు" అని కొనియాడారు. అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించాను. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి మంత్రి మీద పూలవర్షం కురిపించి ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది. గత ప్రభుత్వంలో చేయని తప్పునకు బాబుగారిని జైలులో బంధించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా ఎన్ఆర్ఐలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చింది" అని నారా లోకేశ్ పేర్కొన్నారు. రెడ్‌బుక్‌లో రెండో అధ్యాయం మొదలు... ఇక వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్టర్స్‌ని కలిశానని లోకేశ్ చెప్పారు. "నిర్విరామంగా ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరిపాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. ఎన్ఆర్ఐలు కూడా సైకో జగన్ బాధితులే. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ అయిపోయింది. రెండోది ఓపెన్ అయింది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నా. అతి పెద్ద వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తా. తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయం. ఎన్ఆర్ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలిచే బాధ్యత నాది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం" అని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.



# పేలిన ఉలిగడ్డ.. ఒకరి మృతి

లక్నో : దీపావళి పండగా సందర్భంగా కొన్నికొన్నిసార్లు కొందరి కుటుంబాల్లో విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. బాంబులను పేల్చే సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉంటే వారి కుటుంబాల్లో తీరని విషయాన్ని మిగుల్చుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తి దీపావళి పటాకులు విక్రయించడానికి 'ఉల్లిగడ్డ' బాంబులతో మోటారు సైకిల్ పై వెళుతుండగా ఒక దేవాలయం వద్ద గుంతలో పడినప్పుడు ఆ ఉల్లిగడ్డ బాంబులు పేలిపోయాయి. దీంతో ఆ వ్యక్తి మరణించగా, మరో ఐదారుగురు గాయ పడ్డారు. ఈ ఉల్లిగడ్డ బాంబుల్లో ఐఈడీ వంటి పేలుడు పదార్థాలు వాడి ఉంటారని అనుమానాలు ఉన్నాయి. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం 12.17 గంటలకు జరిగినట్లు సీసీటీవీ కెమెరా ఫుటేజ్ చూపుతోంది. గాయ పడిన ఆరుగురు వ్యక్తులు జిల్లా కేంద్ర దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాంబు పేలుళ్లతో ఆ ప్రాంతం అంతా పొగ కమ్మేసింది. పేలుడుతో పరిసర ప్రాంతాలు భయానకంగా మారాయి.స్కూటర్ మీద ఉల్లిగడ్డ బాంబులు తీసుకెళ్తున్న వ్యక్తిని సుధాకర్ అని గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తూకాకీ తూటాలకు ఇద్దరి బలి


### ఆసుపత్రిలో మరొకరికి చికిత్స

న్యూడిల్లీ : దీపావళి రోజున దేశ రాజధాని ఢిల్లీలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. షహదారా ప్రాంతంలో తుపాకీ తూటాలకు ఇద్దరు బలయ్యారు. మరో మైనర్ గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫార్స్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఈ కాల్పుల ఘటన చోటు చేసుకున్నది. మృతులు ఆకాశ్ (40), రిషబ్ (16) మృతి చెందగా.. క్రిష్ శర్మ (10) గాయపడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. షహదారా ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. రాత్రి సమయంలో బిహారీ కాలనీలో కాల్పులు జరిగినట్లు పీసీఆర్ కాల్ వచ్చిందన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. ఆకాశ్, అతడి మేనల్లుడు రిషబ్, కొడుకు కుమారుడు క్రిష్‌కు గాయాలయ్యాయన్నారు. తీవ్ర గాయాలతో ఆకాశ్, రిషబ్ చనిపోయారని చెప్పారు. ప్రాథమిక విచారణలో ఐదురౌండ్లు క్పాలు జరిగినట్లుగా తేలింది. గుర్తు తెలియని వ్యక్తి తుపాకీ కాల్పులు జరిపే ముందు పాదాలను తాకాడు. ఆ తర్వాత కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆకాశ్ శర్మ పక్కనే ఉన్న రిషబ్, క్రిష్‌కు సైతం తూట గాయాలయ్యాయి. వారిని ఆసుప్రతికి తరలించగా.. క్రిష్ శర్మ చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, కాల్పులకు కారణాలు తెలియరాలేదు.

# నేడు గోవర్ధన పూజ

### భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడికి అన్నప్రసాదాల నైవేద్యం

తిరుమల : ఐదు రోజుల దీపావళి పండుగలో భాగంగా చివరి రోజున గోవర్ధన్ పూజ నిర్వహిస్తారు. ఉత్తరాదిలో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన కన్నయ్యను పూజించే సంప్రదాయం ఉంది. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ రోజున గోవర్ధన పూజ పండుగను జరుపు కుంటారు. గోవర్ధన పూజను అన్నకూట్ అని అంటే 'ఆహార పర్వతం పిలుస్తారు. ఈ రోజున హిందువులు తమ ఇళ్లలో దేవుడికి కృతజ్ఞతను తెలియజేయడానికి అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసి సమర్పిస్తారు. గోవర్ధన పూజ రోజున ఆవు పేడతో గోవర్ధన మహారాజ్ విగ్రహాన్ని ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తారు. ఈసారి దీపావళి రెండు రోజులు రావడంతో గోవర్ధన్ పూజ తేదీ విషయంలో గందరగోళం నెలకొంది. గోవర్ధన్ పూజను నవంబర్ 1వ తేదీన అని కొందరు నవంబర్ 2వ తేదీన అని మరికొందరు వాదించడంతో ప్రజల్లో గందర గోళం నెలకొంది. కార్తీక ప్రతిపద తిథి శుక్రవారం సాయంత్రం 6.16 గంటలకు ప్రారంభమవుతుంది. పసుపు కుంకుమ చందనంతో అలంకరించి పూలజు చేస్తారు. కుటుంబ సమేతంగా కృష్ణుడిని స్తుతిస్తూ భజనలు చేస్తారు. దీని తర్వాత పాలు, తాంబూలం, పాల పదార్థాలు, అన్నకూట్ మొదలైన వాటిని నైవేద్యంగా పెట్టడం ఆనవాయితీ. తర్వాత కుటుంబ సభ్యులందరితో కలిసి నీళ్లలో పాలు కలిపి ఏడుసార్లు కన్నయ్యకు ప్రదక్షిణలు చేస్తారు. ఇలా ఏడుసార్లు ప్రదక్షిణాలు చేసిన తరువాత, నెయ్యి దీపం వెలిగించి హారతి ఇస్తారు. ఇలా చేసిన తరవాత పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. ఓ రకంగా దీపవాళి మరుసటి రోజు శ్రీకృష్ణుడిని కొలవడమే ఈ పండగ పరమార్థతంగా చెప్పుకోవాలి.



ఆధ్యాత్మికం

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యకయ్య




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సీపీఎం పెద్దపల్లి మండల 2వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీపీఎం పార్టీ జండాను కల్లెపల్లి అశోక్ ఆవిష్కరించారు. అనంతరం శాంతినగర్ పార్టీ కార్యాలయంలో మండల రెండవ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి యాకయ్య సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభలో మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం మండల పార్టీ పనిచేయాలని ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా, కునారం బ్రిడ్జి పనులు వేగవంతం చేసే విధంగా, డబుల్ బెడ్రూంలో నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా పోరాటాలు చేయాలని, పెద్దపల్లిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ కార్డు, ఇంటి స్థలంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో కార్మికుల సంఖ్యను పెంచి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని మున్సిపల్ కార్మికులకు ఒక్క పూట పని కల్పించాలని మండలంలోని వివిధ గ్రామాల్లో దళిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే విధంగా పోరాటాలు నిర్వహించాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మతోన్మాద చర్యల కొట్టుకుంటుందని దీనికి వ్యతిరేకంగా ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయాలని అన్నారు. నవంబర్ 23, 24 తేదీల్లో ఎన్టిపిసి లో జరిగే సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని, ముందు రోజు జరిగే ర్యాలీ, బహిరంగ సభలో మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొనే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ మండల మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సెపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదింపల్లి శ్రావణ్, ఎస్, దిలీప్, వెంకటస్వామి, కాజా, నవీన్ , ఆరేపల్లి చంద్రయ్య కుక్క అన్వేష్, సురేష్, శ్రీశైలం ,కృష్ణ సందీప్, సదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానికి కాంగ్రెస్ వాదుల నివాళులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక తెలంగాణ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ వాదులు గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వవర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ యూఐ పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ ఆద్వర్యంలోఏర్పాటుచేసిన కార్యక్రమంలోపాల్గొన్న కాంగ్రెస్ వాదులు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. స్వర్గీయ ఇందిరా గాంధీ భారతదేశపు మొట్టమొదటి, తొలి మహిళా ప్రధానమంత్రి అన్నారు. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం పరిపాలన కొనసాగించి, భారత ప్రజల ఆదరాభిమానాలు అందుకున్న మహోన్నతమైన మహిళా ప్రధాని ఇందిరమ్మ అని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాలనీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, నాయకులు మారెల్లి రాజిరెడ్డి, బి.శంకర్ నాయక్, కొత్త సత్యనారాయణ రెడ్డి, జక్కుల దామోదర్, దేవనపల్లి చక్రపాణి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓట్ల నమోదు పత్రలను

## సర్దార్ రవీందర్ సింగ్‌కు అందజేసిన పలువురు కార్పోరేటర్లు



**కరీంనగర్ టౌన్, నవంబర్1(ది క్రైమ్ న్యూస్):** నగరంలో పలువురు మాజీ కార్పోరేటర్లు వారి వారి డివిజన్‌లలో సేకరించిన ఓట్ల నమోదు చేసిన పత్రలను మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ను వారి కార్యాలయంలో కలిసి అందజేసినారు. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నవంబర్ అరో తారీకు నాటికి ఓటు నమోదు పక్రియ ముగుస్తుందని కేవలం ఐదు రోజులు మాత్రమే ఇంకా సమయం మిగిలి ఉందని ఈ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో ఉన్న పట్టభద్రులు తమ ఓట్ల నమోదు ను చేసుకోవాలని వారు కోరారు. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో దాదాపుగా పది లక్షల మంది పట్టభద్రులు ఉంటారనే అంచనా ఉంది. కానీ ఇప్పటి ఓట్ల నమోదు శాతం చూసుకుంటే మాత్రం చాలా తక్కువగా ఉంది ఇంకా ఇప్పటివరకు ఒక లక్ష ఓట్లు కూడ నమోదు కాలేదని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధవులు త్వరగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఓట్ల నమోదులో ఈ నాలుగు జిల్లాల పరిధిలో ఉండే వారు పెద్దఎత్తున ఓట్ల నమోదులో భాగస్వామ్యం కావాలని మనం వేసే ఓటే ప్రజాస్వామ్యానికి రక్షణ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఎడ్ల అశోక్, సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కొత్తకొండశ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ 40వ వర్ధంతి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లిలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిపారు. ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్, కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ తొలి మహిళ ప్రధానిగా ఇందిరా గాంధీకి పనిచేసిన ఘనత దక్కిందన్నారు. ఇందిరా గాంధీ గరీభి హటావో నినాదంతో, పేద బడుగు బలహీన వర్గాలకు 20 సూత్రాల పథకాన్ని పెట్టి ఆదుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, పైడ పద్మ రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, కోల అనిల్, గంగుల సంతోష్, తాళ్ళ కళ్యాణ్, సంతోష్, నదీమ్, రవూఫ్, ఫసి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

### రేకుర్తి - కొత్తపల్లి రహదారికి సర్దార్ పటేల్ మార్గ్ గా నామకరణం



**కరీంనగర్ టౌన్, నవంబర్1(ది క్రైమ్ న్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సహజ కళాశాల, ఢిల్లీ జూనియర్ కళాశాల ఏరియాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి బాధ్యులు పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమితి బాధ్యులు మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత కోసం పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితంస్ఫూర్తిదాయకమన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి నిర్వాహకులు బండ గోపాలరెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ జి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సర్దార్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా ప్రభుత్వ నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని స్థానిక విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రేకుర్తి -కొత్తపెల్లి రోడ్డు మార్గానికి సర్దార్ పటేల్ మార్గ్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు నాగమల్ల సురేష్, డిల్లీ జూనియర్ కలశాల చెర్మెన్ సతీష్ రెడ్డి,పసుల శ్రావణ్,తొర్తి శ్రీనివాస్,నక్క ప్రమోద్, పుర ప్రముఖులు, విద్యార్థి నాయకులు, కార్మికనాయకులు, న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలలో పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ

### ఉదారత చాటిన రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు





**మణుగూరు, అశ్వాపురం, ( ది క్రైమ్ న్యూస్ ):** మండలంలోని హరిఫా అండ్ రోస్ని, సీతారామపురంలోని మానవీయ వృద్ధాశ్రమంలో శుక్రవారం అశ్వాపురంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ కొంతమంది వృద్ధులు తమ జీవితపు మలి సంధ్యలో పడుతున్న ఇబ్బందులను తెలియజేయడంతోపాటు వారికి సహాయం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధాశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిక




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన కార్మిక నాయకుడు పెర్క రాజమల్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని ఆద్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి రాజమల్లుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సురేందర్ రెడ్డిని సురేందర్ రెడ్డిని సన్నీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏఐఎఫ్ బీ అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో పోటీ పడి విజయం సాధించేలా పని చేయాలని నాయకులకు సురేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా ఏ ఐ టీ యూ సి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మణుగూరు, అశ్వాపురం, (ది క్రైమ్ న్యూస్):** మొండికుంట భవన నిర్మాణ కార్మిక సంఘంలో ఈరోజు ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సర్వ. కృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క జెండా ఆవిష్కరణను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ జండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెనుముక్కల సత్యం యూనియన్ అధ్యక్షులు సర్వ.కృష్ణ , యూనియన్ కార్యదర్శి పసుల ప్రభాకర్, చుంచు కొమురయ్య, వీపురి శ్రీను, చింతోజు ఉపేంద్ర చారి, ఎస్.కె జలీల్ పాషా, సర్వ కళ్యాణ్, పురమ సంతోష్, జంగిలి రఘుపతి, పసుల లక్ష్మయ్య, మొండికుంట మల్లెలమడుగు మల్టీపర్పస్ వర్కర్స్ డేరంగుల చెంచు ఎడెల్లిశ్రీనుమరియు తదితరులు పాల్గొన్నారు.


# గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలి

## - డీ ఎం పద్మావతి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** టి ఎస్ ఆర్టీసీ తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిరక్షణ కోసం శుక్రవారం నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ స్పాస్ ప్రోగ్రాం ను టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపో ఆవరణలో డిపో మేనేజర్ వి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ భార్యాభర్తలను తీసుకొని వచ్చి వివిధ రకాల టెస్టులను చేయించుకొని మీ ఆరోగ్యాన్ని మీ జీవిత భాగస్వామిల ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది తదితరులను కోరారు. ఈ కార్యక్రమలో ఎం ఎఫ్ విజయ్ కుమార్, ఏ ఎం ఎఫ్ సమద్, ఎస్ టీ ఐ రజిత, ఎల్ హెచ్ గోపాలరెడ్డి హెల్త్ వాలంటీర్లు ,సతీష్, ఉమా, ఏడీసీ లు మెకానిక్ లు శ్రామిక్ లు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ధర్మపురి నవంబర్1, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. దేవస్థానమునకు అనుబంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం శ్రీ శారదాంబ శంకరాచార్యుల వారి దర్శనం మరియు శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి శ్రీ స్వామివారి శేషవస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథం, సాయికుమార్ మరియు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# మెస్ చార్జీలు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

## - మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, (ది క్రైం న్యూస్ ):** విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం చేశారు. విద్యార్థులకు మెస్ చార్జీలు 3 నుంచి 7వ తరగతి వరకు రూ.950 నుంచి రూ.1330, 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1500 నుంచి రూ. 2100కు పెరిగాయని, కాస్మోటిక్ చార్జీలు 3 నుంచి 7వ తరగతి వరకు రూ.55 నుంచి 175 రూపాయలు, 8 నుంచి 10వ తరగతి వరకు రూ.75 నుంచి రూ.275కు పెరిగాయని, అలాగే 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు, 8 నుంచి 10వ తరగతి వరకు రూ.62 నుంచి 200 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగిందని, గత బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచకపోగా, సకాలంలో బోధన రుసుములు, ఉపకార వేతనాలు అందించలేదని, విద్యార్థులకు, యువతకు భవిష్యత్తుపై ఆశలు కల్పిస్తూ కేసీఆర్ ప్రకటించిన బంగారు తెలంగాణ కాస్త భ్రమల తెలంగాణగా మారిపోయిందని, విద్యారంగం మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన సంక్షోభానికి గురైందని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యారంగానికి సంబంధిన పథకాలు, హామీలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్న తరుణంలో పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమం, రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ తో సహా మంత్రివర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# డిజెలపై వినియోగం పై నిషేధాజ్ఞలు పొడగింపు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



కరీంనగర్ టౌన్, నవంబర్1(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 30 వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ అసౌకర్యం తో కూడిన డిజె ధ్వని వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్ సెట్లు వినియోగించాలో పరిమితులున్నాయని, వాటికి లోబడి వినియోగించుకోవాలని, ముందస్తుగా అనుమతి పొందినట్లైతే వాటిని అనుసరించి భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ తెలియజేశారు.

# ఘనంగా స్వర్గీయ ఇందిరగాంధీ 40వ వర్ధంతి వేడుకలు

## రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండల కేంద్రంలోని స్థానిక శ్రీపాద భవన్ (ఐఎన్టీయూసీ) ఆఫీస్ లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపన్న, సెంటనరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని గాంధీ (నవంబర్ 19, 1917 అక్టోబర్ 31, 1984) భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి.ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసారు. ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రుకి మొదటిసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసారు. 1964 సంవత్సరములో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదుర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేసారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్ట రాజ్ కుమార్, నరువెద్ది తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్య ప్రవేశాల గడువు పెంపు

**జమ్మికుంట నవంబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక వ్వి విద్యాలయంలో డిగ్రీ దూరవిద్యలో బి.ఏ, బికాం, బిఎస్సీ, కోర్సులలో అడ్మిషన్లకు దరఖాస్తు గడువు ఈనెల 15 వ తేది వరకు పొడగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, కో ఆర్డినేటర్ డాక్టర్ కె, రాజేంద్రం గారు తెలిపారు. అలాగే ద్వితీయ, తృణమ సంవత్సరం చదువుతున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నంబరుకు గాని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటరు లో సాంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

# పాఠశాలను సందర్శించిన ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక సెక్టార్.3 పాఠశాల ను శుక్రవారం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాలకు వచ్చిన కార్యదర్శి పాఠశాల లో సీబి ఎస్ఈ విద్యకు సంబందించిన పనుల పురోగతి, పాఠశాల భవనం యొక్క పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సమావేశమై, సమైక్యత, నిజాయితీ, పర్యావరణ పరిరక్షణ కు పాటు పడుతూ.. విద్యతో సర్వతో ముఖా భివృద్ధి అనే అంశాలపై మాట్లాడారు. అలాగే హిందీభాష, వ్యాయమవిద్యాగూర్చి సమగ్రంగా వివరించారు. విద్యకు సంభందించి నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఆయన ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇక ఆయన వెంట పాఠశాల హెడమాస్టర్ యన్. సుందర్ రావు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం



**ముత్తారం.నవంబర్.01.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో ఎన్యూమరేటర్లు శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు.ఈ సర్వేలో ముత్తారం ఎంపీడీవో సురేష్ పాల్గొనీ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల అంశాలపై ఎన్యుమరేటర్లు వివరాలను సేకరిస్తున్నారని గ్రామాల్లో ఎన్యూమరేషన్ను బ్లాక్ లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్కు ఒక్కొక్క ఎన్యూమటర్కు సర్వే విధులు కేటాయించారు. సర్వే నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి సూపర్వైజర్లకు భాధ్యతలు అప్పగించారు. దీంతో ఎన్యూమరేటర్ సిబ్బంది హౌస్ లిస్టింగ్ ప్రారంభించి సర్వే చేపడుతున్నారు. సర్వే ప్రారంభానికి ముందే ఇంటింటికి వెళ్ళి సర్వే ఉద్దేశ్యాన్ని ఇంటి యజమాని, కుటుంబ సభ్యులకు వివరించారు. సర్వే సిబ్బంది షెడ్యూల్ వివరిస్తూ ఆధార్ కార్డు,ఆహార భద్రత కార్డు,పట్టా పాస్ పుస్తకం దగ్గర ఉంచుకోవాలని ఇప్పటికే సూచించారు. సందర్శించిన ఇంటికి ప్రభుత్వం పంపిణీ చేసిన స్టిక్కర్ అంటించారు.

# మంత్రుల మాట సద్ది మూట

## - అటుకెక్కిన 6 గ్యారంటీలు....

## - అశ్వాపురం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్



**మణుగూరు, అశ్వాపురం, ( ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అమలు గాని ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానే నిండా ముంచిందని అశ్వాపురం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ తెలిపారు. సీఎం చెప్పిన దొంగ మాటల దారిలోనే మంత్రులు ప్రయాణిస్తున్నారు. దసరా దీపావళి పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని మంత్రులు ప్రకటించారు. కానీ అన్ని పిట్టలదొర చెప్పిన మాటల వాలే ఉన్నాయన్నారు. వానాకాలం వరి కోత సాగుతున్న రైతుబంధు వెయ్యలేదు 15000 రైతు భరోసా ఇచ్చే ఉసే లేదు. కనీసం పండిన పంట కొనుగొలు చేయడం లేదు. అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ మాఫీ ఆచూకీ లేకుండా పోయింది.... కల్లాల్లో మార్కెట్ యార్డులో ధాన్యం తడిసి ముద్దాయినా రైతు కన్నీళ్లు పెడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు మంత్రులకు ఆలోచన లేకుండా పోయింది.... పంటకు 500 బోనస్ ఇస్తామన్నది దేవుడు ఎరుగు కాని రైతుల పండించిన పంటని కొనుగోలు చేయాలని అదేవిధంగా 6 గ్యారంటీలను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర లేచి ప్రజలకు చెప్పిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల రైతులతో మరియు 6 గ్యారంటీలకు అర్హతులైన ప్రజానీకంతో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ తెలియజేశారు.

# ఏక్ దివాస్ ప్రతిజ్ఞ చేసిన పోలీసులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** గోదావరిఖని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలమేరకు కార్యక్రమంలో పాల్గొన్న స్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఉక్కు మని షి, భారతరత్న, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు పాటుపడిన తీరును సిబ్బందికి వివరించారు. అనంతరం సిబ్బందితో భారతీయ ఏక్ దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐలు వెంకటకృష్ణ, ఫరీద్, అహ్మదుల్లా, ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు భార్గవ్, ప్రవీణ్, రవికుమార్, వెంకటేష్, అనూషలు పాల్గొన్నారు.

# గిరిజనుడు కాదు గిరిజనేతరుడే

## - ధృవీకరించిన జిల్లా కలెక్టర్ జితేష్

## - ఫలించిన ఎనిమిదేళ్ళ గిరిజనులు పోరాటం. ఎట్టికేలకు రద్దైన కుల ధృవీకరణ పత్రం



**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** చర్ల మండలానికి చెందిన మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య ఎస్టి (కోయ) కుల ధృవీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన డి ఎల్ ఎస్ సి లో రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఇచ్చిన ఉత్తర్వుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకిరామ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల పట్టణానికి చెందిన గీద కోదండ రామయ్య గత 25 సంవత్సరాలుగా ఎస్టీ బోగస్ కుల ధ్రువీకరణ పత్రంతో ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ తెగల రిజర్వేషన్లను అనుభవిస్తూ వస్తున్నారని అన్నారు.ఎస్టి రిజర్వేషన్ తో ఎన్నో సంవత్సరాలుగా ఆదివాసీలను ప్రభుత్వాలను మోసం చేసి అనేక రాజకీయ పదవులను చేపట్టారని తెలిపారు.ఆయనపై 2016 లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేసిన ఫిర్యాదు మేరకు 8 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన పోరాటం అనంతరం కలెక్టరేట్ కోర్టు ఎస్టి కులదృవీకరణ పత్రాన్ని రద్దు పరుస్తూ తీర్పు వెలువరించడంపై జిల్లా కలెక్టర్ కి,ఈ పోరాటానికి అండగా నిలిచిన ఆదివాసి ఉపాధ్యాయ సంఘాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా నెల రోజులపాటు భజన కార్యక్రమం

## శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో కార్తీక మాస భజన కార్యక్రమం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస భజన కార్యక్రమం ఈనెల 2 నుండి ప్రారంభం కానుంది. ఈ నెల 2వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు కార్తీక మాసంలో నెలరోజుల పాటు భక్తులు ఈ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ భజన కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. నెలరోజుల పాటు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు జరిగే భజన కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని భక్తులు కోరారు. మంథనిలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయంలో గత మూడు సంవత్సరాల నుండి శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తులు నిత్యాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధి పనుల విషయంలో వెనుకడుగు వేయం

## - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట నవంబర్ 1: (ది క్రైమ్ న్యూస్ ):** లక్షెట్టిపేట మున్సిపాలిటీ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రభుత్వ ఆసుపత్రి పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించినారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి సౌకర్యలతో ముప్పై పడకలు ఏర్పాటు చేస్తూ పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను బిసి వసతి గృహానికి కేటాయిస్తున్నాం. ఇందులో నూట ఎనభై మంది విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో వసతి ఏర్పాటు చేస్తాం.. ఇరవై తేదీనుండి హాస్టల్ పనులు ప్రారంభమౌతాయని అన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీపడభోమని ఆయన స్పష్టం చేశారు.. అలాగే మండలంలో ఫైర్ స్టేషన్ లేనందున త్వరలో నే మున్సిపాలిటీ లో ఫైర్ స్టేషన్ తీసుకచ్చే ఏర్పాట్లు చేస్తాను అని తెలిపారు.. ఈ



కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, జిల్లా ఆర్జీఫీస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణచేందర్ రావు, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, వార్డ్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సర్దార్ పటేల్ చేసిన సేవలు అమోఘం

## - సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించిన రామగిరి మండల బిజెపి నాయకులు

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండల బిజెపి ఆధ్వర్యంలో సెంటరనరీ రాణి రుద్రమదేవి గ్రౌండ్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం ఉద్ధృతం అవుతున్న దశలో పటేల్ న్యాయవాద వృత్తిని, ప్రాక్టీస్‌ను వదిలేశారు. తర్వాత ఉద్యమంలో క్రియాశీలకంగా మారారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. గ్రామాల్లో పర్యటించడం, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను స్వతంత్ర్య పోరాటంలో భాగం చేయడం, విదేశీ వస్త్రాలు, మద్యం అమ్మకాలను అడ్డుకోవడం వంటి కార్యక్రమాలు చేసేవారు. బ్రిటీష్ అధికారులు తీసుకువచ్చిన భూ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రారంభించిన బర్డోలి సత్యాగ్రహం సత్యాగ్రహ లో పటేల్ కీలకంగా వ్యవహరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ లేకపోతే ఈరోజు తెలంగాణ ప్రాంతం నిజాం నవాబ్ చేతిలో ఉండేదని అప్పుడు ఎంతోమంది తెలంగాణ విమోచన



కోసం పోరాటం చేసిన వాళ్లని ఇప్పుడున్న రాజకీయ నాయకులు మర్చిపోవడం బాధాకరం వాళ్లు పోరాటం చేయకపోతే తెలంగాణ రాష్ట్రం ఉండేది కాదని ఇప్పటికైనా అప్పటి ఉద్యమ నాయకురాలు నాయకుల పేర్లను పాఠ్యపుస్తకాలు చేర్చాలి అని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉంది ఆనాటి పోరాట నాయకులు లేకపోతే నిజాం నవాబులకు వ్యతిరేకంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయారు వారిని మర్చిపోకుండా వారి యొక్క చరిత్రను పాఠ్య పుస్తకాలో చేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, కందుల మహేష్, దేవేందర్, నిఖిల్, రమేష్, రవీందర్, నాయక్దసరా సినిమాలో నటించిన శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి

### - భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి
### - అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-త్రీ జి.ఎం నరేంద్ర సుధాకరరావు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో ఆర్.జి-త్రీ ఏరియాకు నిర్దేశించిన 4.39 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.22 లక్షల టన్నులు అనగా 119 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 42.70 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.65 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.04 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ అక్టోబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.46 లక్షల టన్నులు అనగా 112 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.76 లక్షల టన్నులు అనగా 126 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

**ముత్తారం.నవంబర్.01.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్(అమ్రాబాద్) గ్రామానికి చెందిన బిస్కుల సమత శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిస్కుల సమత-సంతోష్ భార్య-భర్తలు ఇద్దరు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారని శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే ముత్తారంలోని ప్రాథమిక కేంద్రంలో చికిత్స అందించిన అనంతరం కరీంనగర్ తరలించగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగానే ఉందని కుటంబ సభ్యులు తెలిపారు.

# సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

### అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఏ.పి.ఎ. జి.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి అక్టోబర్ నెలలో నిర్దేశించిన 0.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.26 లక్షల టన్నులు అనగా 315 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.16 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# గోల్ఫ్ ఆడాలంటే శారీరక, మానసిక బలం కావాలి

## ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ జెర్సీ ఆవిష్కరనలో గవర్నర్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** గోల్ఫ్ లో విజయం సాధించాలంటే మానసికంగా బలం అవసరమని తెలంగాణ గర్నర్ జిష్టు దేవ్ వర్ అన్నారు. శారీరక బలంతో పాటు గోల్ చేసే నైపుణ్యం ఇక్కడ ముఖ్యమని అన్నారు. అప్పుడే గెలుపు సాధ్యమని చెప్పారు. శ్రీనిధి యూనివ్సిటీ తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ జెర్సీ లాంఛ్ కార్యక్రమానికి ముఖ్యఅథిగా హాజరయ్యారు జిష్ణు దేవ్ వర్మ. ఈ సందర్భంగా టీపీజీఎల్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో డంప్ యార్డ్ గా ఉన్న ప్రాంతాన్ని అందమైన గోల్ఫ్ కోర్స్ గా చేసినందుకు అభినందించారు. మన ప్రాంతంలో గోల్ఫ్ అభివృద్ధికి ఈ లీగ్ ఉపయోగ పడుతుందన్నారు. మనిషి ఎలా ప్రవర్తించాలో గోల్ఫ్ నేర్పిస్తుందన్నారు. గత 15 ఏళ్లుగా గోల్ఫ్ స్టిక్ పట్టుకోలేదని.. మళ్ళీ ఇపుడు మొదలుపెడతానని చెప్పారు. వారసత్వ సంపద, పర్యావరణ హితంగా ఉన్న ఈ గోల్ఫ్ క్లబ్ తనకు బాగా నచ్చిందన్నారు. బహుశా త్వరలో తనను గోల్ఫ్ క్లబ్ లో చూడొచ్చని గవర్నర్ చెప్పారు .

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు





**తిమ్మాపూర్ నవంబర్ 01 ( క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టి జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటికి వెళ్లి మంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మామిడి అనిల్ కుమార్ ని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా నాయకులు పోలు రాము, పోలు రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ సాయిల్ల రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు మండలం నాంచారి మదుర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి. చెందిన దీకొండ శ్రీనివాస్ కుటుంబానికి నాంచారి మాదుర్ సహాయ నిధి గ్రూప్ ద్వారా గ్రామ యువత తరుపున శ్రీనివాస్ కుటుంబానికి 76000 ఆర్థిక సహాయం దాతల ఆధారంగా ఇవ్వడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకొని, సహకరించిన గ్రామ యువత మరియు స్నేహితులకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాంచారి మదూర్ యూత్ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పై సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

### - మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమానికై పెద్దపల్లి జిల్లాలోని మంథని నియోజవర్గ బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ , ఓసి కులాల సమీక్ష సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కులగణన పై సమీక్ష నిర్వహిస్తారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్వచ్ఛంద సంఘ నాయకులు, కులాల వారీగా ప్రాతినిథ్యం వహిస్తున్న నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పెద్దపెల్లిలోని ఆర్కే గార్డెన్, కూనరం రోడ్డు 02-11-2024 శనివారం రోజున ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఈ యొక్క కార్యక్రమానికి మంథని నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# ఇంటింటికి సర్వే చేసిన ఎంపీడీవో



**ఇల్లందకుంట, నవంబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ ఒకటవ నుండి మూడో తేదీ వరకు నిర్వహిస్తున్నామని, సమగ్ర సర్వేలో మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం రోజున కుటుంబ సర్వే ఎంపీడీవో పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 1 నుండి మూడవ తేదీ వరకు సమగ్ర కుటుంబ సర్వే ఇంటికి ఇంటింటికి నిర్వహించారని ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి వెళ్లి సభ్యుల వివరాలు తెలుసుకొని సర్వే నిర్వహించామని ఎంపీడీవో తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించి సర్వే నిర్వహిస్తున్నట్లు ఈ సర్వే కు ప్రజలు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ రెడ్డి, ఏపీఓ రాజేశ్వరరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

# కాపర్ వైర్ దొంగలు అరెస్ట్

## - 5 లక్షలు విలువ చేసే సొత్తు స్వాధీనం - దొంగతనం జరిగిన 48 గంటల్లోనే దొంగలను పట్టుకున్న జమ్మికుంట పోలీసులు

**జమ్మికుంట నవంబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో ఉన్న రైల్వే శాఖ కు కాపరు వైరు సరఫరా చేసే ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ గోదాం లో నిల్వ ఉంచిన సుమారు నాలుగున్నర లక్షల విలువ చేసే కాపర్ వైర్ ను నవంబర్ 29వ తేదీన గోదాం షట్టర్ తాళాలు పగల కొట్టి కాపర్ సుమారు 500 కేజీల వైరును దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా 48 గంటల్లో అదుపులో తీసుకొని, దొంగలించబడిన సుమారు 5 లక్షల విలువచేసే కాపర్ వైర్లు స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా జమ్మికుంట సిఐ వరగంటి రవి మీడియా సమావేశం నిర్వహించారు. గోడౌన్ ఇంచార్జ్ జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో పలు విషయాలు బయటపడ్డాయి. కాపర్ వైర్ దొంగలు ఎవరికి అనుమానం రాకుండా సుమారు పదిమంది మహిళా కూలీలను తీసుకువచ్చి వారి ద్వారా కాపర్ వైర్ న గోదాం నుండి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు తేలింది. ఈ మహిళలు నిజంగా దినసరి కూలీలైన, లేక వీరు కూడా నేరస్థులైన అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ప్రధాన నిందితులైన బండావతి సందీప్ అనే వ్యక్తి మరో వ్యక్తి




బాలు తో కలిసి నవంబర్ 29న సుమారు 5 లక్షల విలువచేసే కాపరువైరును దొంగతనం చేసి కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనకయ్య అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి దొంగలతో పాటు ఒక ఆటోను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని కేసును చేదించిన జమ్మికుంట పట్టణ ఎస్ఐ ఆరోగ్యం హెడ్ కానిస్టేబుల్ మోహన్, సదయ్య సంపత్ లతోపాటు కానిస్టేబుల్ వేణు మిగతా సిబ్బందిని సిఐ ప్రత్యేకంగా అభినందించారు.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## - మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రతి విద్యార్థి తరగతి స్థాయి నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలనికోవాలని తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక మండల శాఖ గౌరవ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య సమన్వయంతో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికను స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా లక్ష్మీ నారాయణ, సిడబ్ల్యూసి జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో పరిశీలన, ప్రశ్న, అధ్యయనం, హేతుబద్ధ ఆలోచనలు, వివేచన విచక్షణ శక్తి, పరిశోధన శక్తి, మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ జనవిజ్ఞాన వేదిక ద్వారా



వెలువడేటువంటి చెకుముకి పత్రికను చదివి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందిం చేందుకు కృషి చేయాలని కోరారు. 8,9,10 వ తరగతి విద్యార్థులకు చెకుముకి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలో ఆయా తరగతిలోని విద్యార్థులందరూ పాల్గొనేటట్లుగా ప్రోత్సహించాలని కోరారు. తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్, సావాలమ్మ కోసం సైన్స్ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఫ్రెండ్స్ పై అవగాహన పెంపొందించడానికి పత్రికను అన్ని పాఠశాలలో విద్యార్థుల చేత చదివించడానికి మా సభ్యులందరికీ సహకారంతో ముందుకు పోతామని అన్నారు. ఈ చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో నవంబర్ 7న మండల స్థాయి, నవంబర్ 21న జిల్లాస్థాయి,నవంబర్ 28 రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 13 14 15 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటాయపాలెం హెచ్ఎం, జెవివి సలహాదారులు తండ ప్రభాకర్, జెవివి ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్ గౌడ్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తులింగం, జెవివి బాధ్యులు పెరుమాళ్ళ రమేష్, కుమార్ స్వామి, బ్రహ్మానందరెడ్డి, శ్రీధర్ రెడ్డి లింగమూర్తి, చిరగాని రమేష్, సమతా, కన్వీనర్లు జ్యోతి, రేణుక, దేవి, కవి రాజ్ ఎల్ల గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన్వాడ ఫామ్‌మౌజ్ కేసు

## చేవెళ్ల ఎక్సైజ్ విచారణకు రాజ్‌పాకాల హాజరు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో కాకరేపిన జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో కీలక నిందితులైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిలను శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీలో డ్రగ్స్ కోణాలపై అరా తీస్తున్న పోలీసులు.. మరోవైపు విజయ్ మద్దూరి ఫోన్?కు సంబంధించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇది వరకే మోకిలా పోలీసులు రాజ్ పాకాలను, విజయ్ మద్దూరి విడివిడిగా దర్యాప్తు చేశారు. దీనికి కొనసాగింపుగా శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ పరిధిలో అక్టోబర్ 26న కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌లో పార్టీ జరిగింది. అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతో పాటు ఫారిన్?లిక్కర్?వాడినందుకు ఎక్సైజ్ యాక్ట్ కింద కూడా కేసు ÷ల్?చేశారు. ఫామ్?హౌస్?లో నిర్వహించిన సోదాల్లో 12 ఫారిన్ లిక్కర్ బాటిల్స్.. ఢిల్లీ, మహారాష్ట్రకు చెందిన రెండు నాన్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్.. 11 కేఎఫ్ బీర్లు.. 7.35 లీటర్ల టీజీ ఐఎంఎఫ్ఎల్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెద్ద మొత్తంలో క్యాసినో కాయిన్స్, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. పార్టీలో 22 మంది పురుషులు,18 మంది మహిళలతో పాటు ఐదుగురు పిల్లలున్నట్టు పోలీసులు గుర్తించారు. 22 మందికి డ్రగ్స్?ర్యాపిడ్ టెస్ట్‌లు చేయగా ప్రముఖ వ్యాపారి విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణయింది. ఎన్?డీపీఎస్?యాక్ట్ కింద కేటీఆర్? బామ్మర్ది రాజ్ పాకాల (50), విజయ్? మద్దూరి (55), ఫామ్?హౌస్?మేనేజర్? కార్తీక్?(30)పై మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా రాజ్?పాకాల, ఏ2గా విజయ్?మద్దూరి, ఏ3గా కార్తీక్?ను చేర్చారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాల స్వయాన కేటీఆర్ బామ్మర్ది కావడంతో జన్వాడ ఫామ్ హౌస్ కేసు పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ ముమ్మరం చేశారు

# ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిందే: కలెక్టర్

**భువనగిరి,నవంబర్1(ది క్రైమ్ న్యూస్):** యాదాద్రి భువనగిరి కొత్త కలెక్టర్ హనుమంతరావు దూకుడు ప్రదర్శించారు. ఆలేరు స్పెషల్ ఆఫీసర్ విధులకు హాజరుకాకపోవడంతో అతడికి కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సమయ పాలన పాటించని ఆలేరు పిహెచ్ సి వైద్య సిబ్బందిపై వేటు వేశారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. తనిఖీలతో ఉద్యోగుల్లో వణుకు పుట్టించారు. సమయపాలన పాటించాలని గట్టిగా ఆదేశాలు ఇచచారు.

# దీపావళి రోజు వేర్వేరు చోట్ల అగ్నిప్రమాదాలు

## సకలంలో మంటలుఆ ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** భాగ్యనగరంలోని మూడు చోట్ల అగ్ని ప్రమాదాలు జరగడంతో కొంత మేర ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనల ప్రదేశాలకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్పీ రోడ్డులోని ఓ గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. దీపావళి పండుగ నేపథ్యంలో బాణా సంచా కాలుస్తున్న క్రమంలో నిప్పు రవ్వలు గోదాంపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రమేష్ ఎలక్ట్రికల్స్‌కు చెందిన గోదాంపైన మంటలు రావడంతో ఒక్కసారిగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రమేష్ ఎలక్ట్రిక్రల్స్ గోదాం పరిసర ప్రాంతాలలో నివాసాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది..అగ్ని ప్రమాదంలో గోదాంలోని ఎలక్ట్రిక్ వస్తువులు అగ్నికి ఆహుతవ్వగా కొంతమేర ఆస్తి నష్టం జరిగినట్లు హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్ 18లో అగ్నిప్రమాదం జరిగింది. ఓ అపార్ట్‌మెంట్‌లోని నాల్గవ అంతస్తు ఫ్లాట్‌లో మంటలు చెలరేగాయి. ఉదయం ఫ్లాట్‌లో పూజలు చేసిన ఇంటి యజమాని బయటకు వెళ్లారు. ఆ సమయంలో బాల్కనీ డోర్‌ను తెరిచి వెళ్లారు. దీంతో ఒక్కసారిగా ఇంటి నుండి మంటలు చెలరేగడంతో భయాందోళనలకు గురైన అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న వారు మంటలను ఆర్పి అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొండాపూర్‌లోని ఓ డంప్ యార్డులో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## - సిపిఎం నాయకులు వడ్లూరి కిషోర్



**జమ్మికుంట నవంబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ని ప్రజల సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాయకులు వడ్లూరి కిషోర్ అన్నారు. పట్టణంలో 30 వార్డులు ఉంటే ఏ ఒక్క వార్డు కూడా సమస్యలు లేకుండా లేవని వార్డులలో మురికి కాలువలు, డ్రైనేజ్ సమస్యలు, సిమెంట్ రోడ్ల సమస్యలు, మంచినీటి సమస్య లతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. పట్టణంలో జనాభా దాదాపు 50 వేల వరకు ఉంటుందని మరియు ఇంకో 50 వేల మంది నిత్యం జమ్మికుంట పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారని వీరికి సౌకర్యానికి అనుగుణంగా స్థానిక బస్టాండ్ ఇరుకుగా ఉండడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుందని వెంటనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అన్నారు అలాగే పట్టణంలో పాత మార్కెట్ యార్డ్ లో దాదాపు మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన మటన్ మార్కెట్ నిర్మాణ దశలో ఆగిపోయిందని వెంటనే నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా వీణవంక రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే వీణవంక రోడ్డు స్థానిక స్మశాన వాటిక వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో స్మశాన వాటిక కొత్తగా నిర్మించి ప్రజలకు ఇబ్బందులకు కాకుండా చూడాలని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ దారిలో కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని అది ఇప్పటివరకు నెరవేరలేదని వెంటనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు . పై సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణ ఘటన

## మైనర్ బాలికపై నలుగురు మైనర్ల లైంగికదాడి

**వికారాబాద్,నవంబర్1(ది క్రైమ్ న్యూస్):** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఎనిమిదో తరగతి చదవుతున్న 13 ఏళ్ల బాలికపై 4గురు మైనర్లు లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ముబావంగా ఉన్న బాలికను తల్లిదండ్రులు ప్రశ్నించడంతో జరిగిన ఘోరాన్ని వివరించింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో శుక్రవారం భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దాదాపు రూ.7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేశారు. గురువారం దీపావళి పండుగ రోజు బ్యాంకాక్ నుండి డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతోందని ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఐ అధికారులకు సమాచారం అందించారు. ఇంజలిజెన్స్ సూచన మేరకు అప్రమత్తమైన డీఆర్ఐ అధికారులు ఎయిర్ పోర్టులో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో వారిని అడ్డుకుని అధికారులు సోదాలు చేశారు. వారి చెక్-ఇన్ లగేజీని తనిఖీ చేయగా.. 13 ప్యాకెట్లలో గంజాయికి సంబంధించిన హైడ్రోపోనిక్ డ్రగ్స్?ను గుర్తించారు. నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్?ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ స్లగ్మింగ్ చేస్తోన్న ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

# పలు ఆలయాల్లో చోరీలు

**వరంగల్,నవంబర్1(ది క్రైమ్ న్యూస్):** వరంగల్ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడ్డారు. వర్ధన్నపేటలోని కోనారెడ్డి చెరువు వద్ద ఉన్న దుర్గమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో చోరీకి పాల్పడ్డారు. దుండగులు అమ్మవారి నగలు అపరించుకుపోయారు. ఆలయాల్లోని హుండీలు పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. అలాగే ఆలయాల పక్కనే ఉన్న ఓ మిల్లులో కూడా నగదు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి విరాలు తెలియాల్సి ఉంది.

# కమర్షియల్ సిలిండర్ల ధరలు పెంపు

**న్యూఢిల్లీ,నవంబర్1(ది క్రైమ్ న్యూస్):** గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీపావళి మరుసటి రోజునే ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచాయి. నవంబర్ 1 నుంచి 19 కిలో కమర్షియల్ ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతున్నట్లు ప్రకటన చేశాయి. దీంతో ఇప్పుడు మరింత భారం పడనుంది. ఒక్కో సిలిండర్ పై రూ. 62 పెంచుతున్నట్లు ఆయిల్ కంపెనీలు ప్రకటించాయి. దీంతో ఒక్కో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర్ రూ 1802లకు చేరింది. అయితే 14.2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడం కొంత ఊరటనిచ్చింది.



# ఇన్‌కమ్ ట్యాక్స్ రిఫండ్ రాలేదా..

## ఆన్‌లైన్‌లో స్టేటస్ చూడండి.. చాలా సులభం..




పరిమితికి మించిన ఆదాయం పొందుతున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లిస్తారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే మీకు వర్తించే పన్ను కన్నా ఎక్కువగా ట్యాక్స్ కడితే ఆ మొత్తం మీకు రిఫండ్ గా తిరిగి వచ్చేస్తుంది. అంటే ఆర్థిక సంవత్సరానికి కట్టాల్సిన పన్ను కంటే అధికంగా చెల్లిస్తే ప్రభుత్వం తిరిగి ఇచ్చేస్తుంది. ఈ అవకాశం ఆదాయపు పన్ను చెల్లిందారులందరికీ ఉంటుంది. దీనిని ఐటీఆర్ ఫైల్ చేసే సమయంలోనే లెక్కిస్తారు. మీ బ్యాంకు ఖాతాలోనే రిఫండ్ సొమ్మును జమచేస్తారు. సక్రమంగా వివరాలు.. మీరు ఇన్ కం ట్యాక్స్ రిటర్న్ (ఐటీఆర్) ఫైల్ చేసే సమయంలో వివరాలన్నీ సక్రమంగా నమోదు చేయాలి. వాటికి సంబంధించిన పత్రాలను కూడా సమర్పించాలి. అప్పుడే ఇన్ కం ట్యాక్స్ రిఫండ్ సక్రమంగా అందుతుంది. ఒక వేళ మోసపూరిత వివరాలతో, తప్పుడు డ్యాక్యుమెంట్లు సమర్పించి రిఫండ్ పొందినట్టు నిర్ధారణ అయితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. రిఫండ్ కోసం ఎదురుచూపులు.. ఇప్పటికే చాలామంది సరైన వివరాలు అందజేసి, ట్యాక్స్ రిఫండ్ కోసం ఎదురు చూస్తున్నారు. వీరందరూ ఆన్ లైన్ లో స్టేటస్ ను తెలుసుకునే అవకాశం ఉంది. చాలా సులభమైన పద్ధతులతో ఆదాయపు పన్ను వాపసు స్థితిని తెలుసుకోవచ్చు. సాధారణంగా ఐటీఆర్ రీఫండ్‌లు దాఖలు చేసిన తర్వాత ఏడు నుంచి 120 రోజులలోపు ప్రాసెస్ అవుతాయి. ఈ సమయాన్ని మరింత తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీ చేసుకోండిలా.. ముందుగా ఇన్ కం ట్యాక్స్ ఇండియా వెబ్ సైట్ లోకి వెళ్లండి. మీ యూజర్ ఐడీ (పాన్ నంబర్), పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్‌ను ఉపయోగించి పోర్టల్‌కి లాగిన్ అవ్వండి. వ్యూ రిటర్న్స్/ఫారమ్స్ ను చూడండి. డ్రాప్ డౌన్ జాబితాలోని సెలెక్ట్ ఎన్ ఆప్షన్ లింక్‌పై క్లిక్ చేయండి. అనంతరం ఆదాయ పన్ను రిటర్న్ లింక్ ను ఓపెన్ చేయండి. అసెస్‌మెంట్ ఇయర్‌ని ఎంటర్ చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయండి. ఐటీఆర్ రశీదు సంఖ్య మీద క్లిక్ చేసి, మీ రిఫండ్స్ వివరాలు తెలుసుకోండి.ఫారమ్ 26లోని పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్స్‌లో కూడా రీఫండ్ చెల్లింపు స్థితి నమోదవుతుంది. మీ ఐటీఆర్ బ్యాంక్ వివరాలలో సమస్య ఉంటే ఆ విషయాన్నిస్క్రీన్ పై తెలియజేస్తుంది. ఆలస్యానికి కారణాలు ఇవే.. కొన్ని కారణాల వల్ల ఐటీఆర్ రిఫండ్లు ఆలస్యం కావచ్చు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తన ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను ఫైల్ చేసేటప్పుడు సరైన బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర బ్యాంక్ సమాచారాన్ని నమోదు చేయడం మరచిపోవచ్చు. అలాగే ప్రయోజనాన్ని పొందడానికి కొంత తప్పుడు సమాచారాన్ని నమోదు చేసి ఉండవచ్చు. ఈ కారణాల వల్ల రిఫండ్ ప్రక్రియలో తిరస్కరణ, ఆలస్యం కలుగుతాయి. వీటిని నివారించాలంటే కచ్చితమైన సమాచారం అందజేయాలి. 26లో క్లెయిమ్ చేసుకున్న టీడీఎస్ రిటర్న్ కు సంబంధించి అసమగ్ర, లేదా తప్పు సమచారం నమోదు చేయడం వల్ల కూడా ఆలస్యం కావచ్చు. పన్ను చెల్లింపుదారులు తమ ఐటీఆర్ ను నివేదించేటప్పుడు కొన్ని వివరాలను నమోదు చేయడం మర్చిపోయి ఉండవచ్చు. అలాగే అదనపు సమాచారం, అవసరమైన పత్రాలను అందజేయకపోయినా ఆలస్యం జరగుతుంది.

## బ్రాండ్ ఒకటే.. ధర కూడా అంతే.. ఆ రెండు కార్ల మధ్య ఎందుకంత పోటీ?




మారుతీ సుజుకి కంపెనీ మొట్టమొదటి స్విఫ్ట్ కారును 2005లో దేశ మార్కెట్లోకి విడుదల చేసింది. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్‌లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు స్విఫ్ట్ సరికొత్త వెర్షన్ 2024 విడుదలైంది. అదే కంపెనీకి చెందిన బాలెనో కూడా ధర పరంగా స్విఫ్ట్‌కు చాలా దగ్గరగా ఉంది. దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈ రెండు కార్లలో తేడాలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం. సరికొత్తగా.. మారుతీ సుజుకి స్విఫ్ట్ కారును సరికొత్త జనరేషన్ సెట్టింగ్ లతో అప్‌డేట్ చేశారు. బయట హెడ్ ల్యాంపులు, బంపర్ల నుంచి డోర్ హ్యాండిళ్ల వరకూ కొత్త ప్యానెళ్లు ఆకట్టుకుంటున్నాయి. అయితే బాలెనో కారు పరిమాణంలో పెద్దదిగా ఉంటుంది. ఈ రెండు కార్లలో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ ఫాగ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ టైల్‌ల్యాంప్‌లు ఉన్నాయి. బాలెనో కారు 16 అంగుళాలు, స్విఫ్ట్ 15 అంగుళాల అల్లాయ్ వీల్స్‌తో వస్తున్నాయి. కొలతలు ఇవే.. కొలతల విషయానికి వస్తే స్విఫ్ట్ 3,860 మిమీ పొడవు, 1,735 మిమీ వెడల్పు, 1,520 మిమీ ఎత్తు కలిగి ఉంది. మరోవైపు బాలెనో 3,990 మిమీ పొడవు, 1745 మిమీ వెడల్పు,1500 మిమీ ఎత్తు ఉంది. కొత్త స్విఫ్ట్ కంటే బాలెనో 20 మిమీ తక్కువ ఎత్తులో ఉంటుంది. ఆకట్టుకునేలా.. స్విఫ్ట్ లో కొత్త ఇంటీరియర్స్ అప్‌డేట్ చేశారు. దీనిలో సరికొత్త డ్యాష్‌బోర్డ్ ఆకట్టుకుంటుంది. 9 అంగుళాల టాబ్లెట్ స్టైల్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ బాగుంది. కలర్ ఎమ్ఐడీ స్క్రీన్‌తో పాటు కొత్త ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. బాలెనోలో మాదిరిగానే ఎయిర్ కండిషనింగ్ నియంత్రణలు ఉన్నాయి. స్విఫ్ట్ ఆల్ బ్లాక్ ఇంటీరియర్ లో వస్తుంది. బాలెనోలో బ్లూ, బ్లాక్ కాంబినేషన్‌లో డ్యుయల్ టోన్ ఇంటీరియర్ ఏర్పాటు చేశారు. బాలెనో ఇంటీరియర్‌లో ఎక్కువ స్థలం కనిపిస్తుంది. దీని వీల్ బేస్ 2520 ఎమ్ఎమ్ కాగా, స్విఫ్ట్ వీల్ బేస్ 2450 ఎమ్ఎమ్ మాత్రమే. బాలెనోలో లాంగర్ బూట్ స్పేస్ 318 కాగా, స్విఫ్ట్ లో 265 మాత్రమే ఉంది. ఈ రెండింటిలో 9 అంగుళాల ఇన్ఫర్మేషన్ టచ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఇంజిన్ సామర్థ్యం.. ఈ రెండు కార్లూ ఫీచర్ల పరంగా ఒకేలా ఉన్నప్పటికీ కొత్త స్విఫ్ట్ మాత్రం కొంచెం ఆకట్టుకుంటుంది. దీనిలో 1.2ఎన్ఏ పెట్రోల్ మూడు సిలిండర్ -సిరీస్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఇది 80 బీహెచ్ పీ, 111.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మరోవైపు బాలెనోలో 1.2ఎన్ఏ పెట్రోల్ నాలుగు సిలిండర్ కే-సిరీస్ ఇంజిన్ ఉంది. దీని నుంచి 88.5 బీహెచ్ పీ, 113 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి అవుతుంది. బాలెనో సీఎన్ జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మారుతీ స్విఫ్ట్ కు మాత్రం లేదు. ధరలు.. కొత్త మారుతీ స్విఫ్ట్ ప్రారంభ ధర 6.49 లక్షలు కాగా, బాలెనో రూ. 6.66 లక్షలకు అందుబాటులో ఉన్నాయి. ఇక మోడల్ స్విఫ్ట్ కారు రూ.9.49 లక్షలు కాగా, బాలెనో ఆల్ఫా రూ. 9.88 లక్షలకు లభిస్తున్నాయి. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు.

## ఎఫ్‌డీ ఖాతాదారులకు గుడ్‌న్యూస్.. స్థిర ఆదాయం కోరుకునే వారికి అదిరే వడ్డీ



ఫిక్స్‌డ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్ లేదా టర్మ్ డిపాజిట్‌లు భారతదేశంలో అత్యంత అనుకూలమైన పెట్టుబడి ఎంపికగా నిలుస్తున్నాయి. తక్కువ-రిస్క్ ప్రొఫైల్‌కు విలువ ఇవ్వడంతో ఈ పథకాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. చాలా మంది పెట్టుబడిదారులు తమ అదనపు నిధులను నిర్ణీత వ్యవధిలో నమ్మకంగా పెట్టుబడి పెడతారు. అలాగే ఎంచుకున్న వ్యవధిలో లేదా మెచ్యూరిటీ సమయంలో స్థిరమైన వ్యవధిలో స్థిర వడ్డీ చెల్లింపులను పొందుతారు. వివిధ బ్యాంకులు పెట్టుబడి వ్యవధిని బట్టి 3 నుంచి 7.50 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ప్రముఖ బ్యాంకులు అందించే ఎఫ్‌డీ వడ్డీ రేట్ల గురించి ఓ సారి తెలుసుకుందాం. ఎస్‌బీఐ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టే కస్టమర్‌లకు వడ్డీ రేట్లు 3 శాతం నుంచి 7.50 శాతం వరకు ఉంటాయి. సీనియర్ సిటిజన్‌లు అదనంగా 50 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) పొందుతారు. ప్రత్యేకించి ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలకు బ్యాంక్ 6.80 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. అంతేకాకుండా రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల కంటే తక్కువ కాల వ్యవధికి, బ్యాంక్ 7 శాతం రేటును అందిస్తుంది. పీఎన్‌బీ అక్టోబర్ 10, 2023 నాటికి పీఎన్‌బీ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను 3.50 శాతం నుంచి 7.50 శాతం వరకు అందిస్తుంది. ప్రత్యేకించి ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం సాధారణ పెట్టుబడిదారులకు వడ్డీ రేటు 6.75 శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్‌లు ఒక సంవత్సర ప్రణాళికలో 7.25 శాతం అధిక రేటును అందుకుంటారు. ఐసీఐసీఐ బ్యాంక్ మే 14, 2024 నాటికి ఈ బ్యాంక్ తన ఎఫ్‌డీ పథకాలకు వడ్డీ రేట్లను 3 శాతం నుంచి 7.50 శాతం పరిధిలో అందిస్తుంది. అదే సమయంలో సీనియర్ సిటిజన్‌లు అదనపు 0.5 శాతం వడ్డీని పొందుతారు. దీని ఫలితంగా 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు వివిధ పదవీకాలాల్లో రేట్లు 3.50 శాతం నుండి 7.50 శాతం వరకు ఉంటాయి. ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం సాధారణ కస్టమర్‌లకు 6.70 శాతం వడ్డీ రేటును అందిస్తారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణ పెట్టుబడిదారులు 6.60 శాతం రేటును పొందవచ్చు, అయితే సీనియర్ సిటిజన్లు అటువంటి డిపాజిట్లపై 7.10 శాతం అధిక రేటుకు అర్హత పొందుతారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సాధారణ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. మెచ్యూరిటీ వ్యవధిని బట్టి మారుతూ ఉంటుంది.

## హోమ్‌లోన్ ముందస్తు చెల్లింపుతో బోలెడు లాభాలు.. వడ్డీ బాదుడు నుంచి రక్షణ

సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి చిరకాల కల. ఈ కలను నెరవేర్చుకునేందుకు ఏళ్ల తరబడి దాచుకున్న పొదుపు సొమ్ముతో పాటు హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. అయితే కొంతమంది హోమ్‌లోన్ తీసుకున్న వెంటనే ఏదైనా అనుకోని సొమ్ము చేతికందితే ప్రీ పెమెంట్ చేద్దామని అనుకుంటూ ఉంటారు. ముఖ్యంగా మీరు గత ఒకటి లేదా రెండు సంవత్సరాలలో హోమ్ లోన్ తీసుకుంటే వడ్డీ రేట్ల పెరుగుదల మీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి మీరు కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చూస్తూ హోమ్ లోన్ ప్రీపేమెంట్ గురించి కూడా ఆలోచిస్తూ ఉండవచ్చు. అదే జరిగితే, ఈ నిర్ణయం తీసుకునే ముందు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు గృహ రుణం తీసుకున్నప్పుడు రుణానికి సంబంధించి ప్రారంభ సంవత్సరాల్లో ఈఎంఐలో వడ్డీ భాగం ఎక్కువగా ఉండే విధంగా ఇది క్రమబద్ధీకరిస్తారు. కాలక్రమేణా ఇది క్రమంగా తగ్గుతుంది. అంటే వడ్డీ భాగం తగ్గుతుంది. కాబట్టి ఆదర్శంగా మీరు ఎంత త్వరగా రుణాన్ని ముందస్తుగా చెల్లిస్తే అంత మంచిది. ఈ విధంగా మీరు ప్రీపెయిడ్ చేసిన డబ్బు నేరుగా హోమ్ లోన్ యొక్క అసలైన మొత్తాన్ని తగ్గించే దిశగా వెళుతుంది కాబట్టి మొత్తం వడ్డీ ధరపై పెద్ద ప్రభావం ఉంటుంది. హోమ్ లోన్‌ను పూర్తిగా తిరిగి చెల్లించడానికి పెద్ద మొత్తాన్ని ఉపయోగిస్తే, సంభావ్యంగా అధిక వడ్డీ రేటుతో అత్యవసర పరిస్థితిలో మీరు మళ్లీ డబ్బు తీసుకోవాల్సి ఉంటుందని మీరు తెలుసుకోవాలి.చాలా మంది వ్యక్తుల కోసం రుణ వడ్డీ రేట్లు 9 శాతం మించిపోయాయి. ఈ ఎలివేటెడ్ రేటు నిస్సందేహంగా అధిక వడ్డీ ఖర్చుల కారణంగా బడ్జెట్‌లను దెబ్బతీస్తుంది. చాలా మంది సురక్షితమైన రుణ స్థాయిలుగా భావించే దాని కంటే ఈ రేట్లు ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయని పరిగణనలోకి తీసుకుంటే ముందస్తు చెల్లింపు ఎంపికను తీవ్రంగా పరిగణించడం మంచిది. గృహ రుణాలు పన్నుల తర్వాత ప్రభావవంతమైన వడ్డీ రేట్లను తగ్గించే పన్ను ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, రుణాన్ని తొలగించే లక్ష్యంతో ఉన్నవారు ఏకమొత్తం మరియు/లేదా కాలానుగుణంగా ముందస్తు చెల్లింపులు చేయడం గురించి ఆలోచించాలి. అయితే ముందస్తు చెల్లింపుల కోసం మీ అత్యవసర నిధిని ఉపయోగించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు ఎప్పుడైనా సంభవించవచ్చు కాబట్టి మీ ఎమర్జెన్సీ ఫండ్‌లోని డబ్బు తాకకూడదని పేర్కొంటున్నారు. మీరు పొదుపు ఖాతాలో మిగులు నగదు లేదా మిగులు ఎఫ్‌డీ వంటి రుణ సాధనాలను కలిగి ఉంటే మీ హోమ్ లోన్‌పై విధించే వడ్డీ కంటే చాలా తక్కువ వడ్డీని పొందాలి. అలాగే ఆ డబ్బును ప్రీపేమెంట్ కోసం ఉపసంహరించుకుని, తిరిగి చెల్లించాలి. ఇది మీ బకాయి ఉన్న అసలు మొత్తాన్ని తక్షణమే తగ్గించి, దానిపై విధించే వడ్డీలో తేడాను కలిగిస్తుంది. మీరు మీ ప్రస్తుత ఆదాయం నుండి కొంత డబ్బును విత్‌డ్రా చేయడం ద్వారా మీ ఈఎంఐను పెంచగలిగితే అది చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# వ్యాపారం

## బజాజ్ నుంచి రూ.లక్షలోపు ధరలో కొత్త ఈ-స్కూటర్.. లాంచింగ్ ఎప్పుడంటే..



ఎలక్ట్రిక్ స్కూటర్లకు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. మహిళలు, పురుషులు కూడా ఈ-స్కూటర్లను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అన్ని కంపెనీలు తమ తమ ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు కాస్త ఎక్కువగా ఉండటంతో మరింత తక్కువ ధరలకు ఈ-స్కూటర్లను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని టాప్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే ఓలా ఎలక్ట్రిక్ తమ చవకైన స్కూటర్ ను తీసుకొచ్చింది. ఇప్పుడు మరో ప్రముఖ బ్రాండ్ బజాజ్ ఆటో అనువైన బడ్జెట్లో ఓ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. త్వరలోనే బజాజ్ చేతక్ నుంచి చవకైన స్కూటర్ అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. పెరుగుతున్న అమ్మకాలు.. బజాజ్ ఆటో గత కొన్ని నెలలుగా మంచి అమ్మకాల గణాంకాలను సాధిస్తోంది. ప్రస్తుత ఉత్పత్తి శ్రేణి మార్కెట్లో బ్రాండ్ ను మంచి స్థానంలో నిలిపాయి. ఇప్పుడు, కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ శ్రేణిని విస్తరించడానికి సిద్ధమవుతోంది. భారతదేశంలో ఎంట్రీ లెవల్ ఇ-స్కూటర్‌ను పరిచయం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ లాంచ్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా కంపెనీ విడుదల చేయలేదు. అయితే, కొన్ని నివేదికలు వచ్చే నెలలో విడుదల చేయవచ్చని సూచించాయి. ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఇప్పటికే ఈ వార్తలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొత్త స్కూటర్ ప్రజలను ఆకట్టుకునేలా ఉంటుందని ఆయన అన్నారు. అంచనా ధర ఇలా.. వస్తున్న నివేదికలను బట్టి రానున్న కొత్త స్కూటర్ కొత్త బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ రూ. 1 లక్ష (ఎక్స్-షోరూమ్) లోపు ఉంటుందని భావిస్తున్నారు. ఇది టెక్-లోడెడ్ అర్బేన్ వెర్షన్ కింద ఉంటుందని అంటున్నారు. రూ. 1 లక్ష ధర పరిధిలో, వినియోగదారులు పరిమిత రంగు ఎంపికలను పొందే అవకాశం ఉంది. ప్రీమియం షేడ్ ఉండదు. వాస్తవానికి, మరింత సరసమైనదిగా చేయడానికి కొన్ని ఫీచర్లు తగ్గించే అవకాశం ఉంది. బ్రాండ్ రాబోయే ట్రీట్‌లో మిశ్రమాలను అందించకపోవచ్చు, ఎందుకంటే దీనికి బదులుగా స్టీల్ వీల్స్‌తో ట్రీట్ చేస్తోంది. వాహనంలో డిస్క్ బ్రేక్‌లు ఉండవని సమాచారం. దీనికి రెండు చివర్లలో డ్రమ్ బ్రేక్‌లు ఉంటాయని చెబుతున్నారు. ప్రీమియం ఫీచర్లు ఉండకపోవచ్చు.. ఫీచర్ల విషయానికి వస్తే, పాత వెర్షన్‌లలో కనిపించే ప్రాథమిక ఎల్సీడీ యూనిట్ కొనసాగే అవకాశం ఉంది. అలాగే రెండు క్యూబీ పాకెట్‌లను పొందుతుందని భావిస్తున్నారు. ఇది రైడర్‌లు ఫోన్‌లు, గాడ్జెట్‌లు లేదా నిక్‌నాక్‌లను నిల్వ చేయడానికి అనుమతిస్తుంది. కంపెనీ ప్రస్తుతానికి పవర్‌ట్రెయిన్ ఎంపికలను వెల్లడించలేదు. అయినప్పటికీ, ఇది అర్బేన్ వేరియంట్ వలె అదే బ్యాటరీ సెటప్‌ను ఖర్చు తగ్గించే పద్ధతిలో ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుత లైనప్.. ప్రస్తుతం బజాజ్ భారతీయ మార్కెట్లో రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లను కలిగి ఉంది. అవి అర్బేన్, ప్రీమియం. మునుపటి ధర రూ. 1.23 లక్షలు కాగా, రెండో ధర రూ. 1.47 లక్షలు. ఈ ధరలన్నీ ఎక్స్-షోరూమ్.

## ఆరోగ్య బీమాతో ధీమా ఉండదా..? నగదురహిత సేవలను పొందడం సులభమేనా..?



ఆరోగ్య బీమా అంటే తరచుగా నగదు రహిత ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రచారం చేస్తూ ఉంటారు. అయితే ఇది అన్ని పరిస్థితులలో నిజంగా నగదు రహితం కాదని అర్థం చేసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్నిసార్లు ఆసుపత్రులు బిల్లులను పెంచడానికి అనవసరమైన విధానాలు పాటించకపోవడ వల్ల బీమా చెల్లింపు ఆలస్యం లేదా తిరస్కరణలకు దారి తీస్తుంది. మరోవైపు చికిత్స అవసరమైనప్పటికీ బీమా సంస్థలు సాంకేతికతలు లేదా పాలసీ మినహాయింపుల ఆధారంగా క్లెయిమ్‌లను తిరస్కరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నగదు రహిత ఆరోగ్య బీమా గురించి వివరాలను తెలుసుకుందాం. కవరేజ్ పరిమితులు ఆరోగ్య బీమా పాలసీలు సాధారణంగా కవరేజీ పరిమితులను కలిగి ఉంటాయి. కొన్ని విధానాలు లేదా చికిత్సలు కవర్ చేయబడవు లేదా నిర్దిష్ట ఆసుపత్రులు లేదా ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు మాత్రమే పరిమితమై ఉంటాయి. చికిత్స లేదా ప్రొవైడర్ మీ బీమా పరిధిలోకి రాకపోతే మీరు జేబులో లేని ఖర్చులను చెల్లించాల్సి రావచ్చు. తగ్గింపులు, సహ-చెల్లింపులు చాలా ఆరోగ్య బీమా పథకాలు తగ్గింపులు, చెల్లింపులతో వస్తాయి. తగ్గింపులు అనేది మీ భీమా కవరేజీని ప్రారంభించే ముందు మీరు తప్పనిసరిగా జేబులో నుంచి చెల్లించాల్సిన మొత్తం, అయితే కొన్ని సేవల కోసం మీరు చెల్లించాల్సిన స్థిర మొత్తాలు కోపేమెంట్‌లు వంటి వివరాలను తెలుపుతుంది. బీమాతో కూడా మీరు ఇప్పటికీ ఈ ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. నాన్-నెట్‌వర్క్ ప్రొవైడర్లు మీరు మీ ఇన్సూరెన్స్ నెట్‌వర్క్‌లో లేని ఆరోగ్య సంరక్షణ ప్రదాత నుంచి చికిత్స పొందితే మీ భీమా చికిత్స యొక్క పూర్తి ఖర్చును కవర్ చేయకపోవచ్చు. అయితే బీమా చెల్లించాక మిగిలిన వ్యత్యాసాన్ని చెల్లించే బాధ్యత మీపై ఉంటుంది. నగదు రహిత ప్రయోజనాలు సాధారణంగా బీమా సంస్థ నెట్‌వర్క్‌లోని ఆసుపత్రులకు మాత్రమే వర్తిస్తాయి. మీరు నాన్-నెట్‌వర్క్ హాస్పిటల్‌కి వెళితే మీరు చాలావరకు ముందుగా చెల్లించి తర్వాత రీయింబర్స్‌మెంట్‌ను క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. డాక్యుమెంటేషన్ ఆస్పత్రిలో జాయిన్ అయ్యే ముందు ఆసుపత్రులు మీ బీమా మరియు చికిత్స కవరేజీని బీమా సంస్థతో ధృవీకరిస్తాయి. అసంపూర్తిగా లేదా తప్పిపోయిన పత్రాలు ఆమోదాలను ఆలస్యం చేయగలవు. ప్రారంభంలో బిల్లులను సెటిల్ చేయాల్సి వస్తుంది. ప్రీ-అథరైజేషన్ అవసరాలు కొన్ని చికిత్సలు లేదా విధానాలు కవర్ చేసే ముందు మీ బీమా కంపెనీ నుండి ముందస్తు అనుమతి అవసరం. మీరు ముందస్తు అధికారాన్ని పొందడంలో విఫలమైతే, మీ బీమా కవరేజీని తిరస్కరించవచ్చు. పూర్తి ఖర్చుకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మినహాయింపులు, పరిమితులు బీమా పాలసీలు తరచుగా కొన్ని చికిత్సలు, విధానాలు లేదా షరతులపై మినహాయింపులు, పరిమితులను కలిగి ఉంటాయి. మీ చికిత్స ఈ మినహాయింపులు లేదా పరిమితులలో ఒకదాని కిందకు వస్తే మీ భీమా దానిని కవర్ చేయకపోవచ్చు. ఆ వ్యత్యాసాన్ని మీరు జేబులో నుండి చెల్లించాల్సి ఉంటుంది. క్లెయిమ్ పరిశీలన బీమా సంస్థలు మీ పాలసీ కవరేజీకి అనుగుణంగా ఉండేలా క్లెయిమ్‌లను జాగ్రత్తగా పరిశీలిస్తాయి. పాలసీలోని వ్యత్యాసాలు లేదా మినహాయింపులు క్లెయిమ్ తిరస్కరణలకు దారితీయవచ్చు.

# షుగర్ ఉన్నవాళ్లు, గర్భిణీ స్త్రీలు టమాటో తినకూడదా..? ఇదిగో క్లారిటీ

టమాటోలో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్, విటమిన్ కె పుష్కలంగా ఉంటాయి. అలానే విటమిన్ ఇ, థయామిన్, నియాసిన్, విటమిన్ బి6, మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్ కూడా పుష్కలంగా లభిస్తాయి. అయితే రైతులు ఈ మధ్యకాలంలో కూరగాయలు, టమాటో పంటలకు ఎక్కువగా పురుగుమందులు వాడుతున్నారు. అందుకే వాటిని కట్ చేసేముందు శుభ్రంగా కడగాలి. ఆర్గానిక్ టమాటోలు దొరికితే మరీ మంచిది. 100 గ్రాముల టమాటోలలో సుమారు 22 కేలరీలు, 4.8 గ్రా కార్బోహైడ్రేట్లు, 3.2 గ్రా చక్కెర, 1.1 గ్రా ప్రోటీన్, 0.2 గ్రా కొవ్వు, 1.5 గ్రా ఫైబర్ ఉంటాయి. ఆహారంలో టమాటోలు తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. టమాటోల్లోని లైకోపీన్ అనే పదార్థం ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారిస్తుంది. అలానే వాటిల్లోని పీచు పదార్థం జీర్ణక్రియ సక్రమంగా జరిగేలా చేస్తుంది. టమాటోలో బీటా కెరోటిన్, లుటిన్ పుష్కలంగా ఉండటం వల్ల కంటి వ్యాధుల నుండి రక్షిస్తుంది. అంతేకాకుండా, టమాటోలో విటమిన్లు. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. టమాటాలోని లైకోపీన్ అనే పదార్థం వంటి హానికరమైన కిరణాల ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. షుగర్ ఉన్నవారు టమాటోలు తినవచ్చా?



టమాటోలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనిని మధుమేహ వ్యాధిగ్రస్తులు తినవచ్చు. కానీ వీటిని సమతుల్య ఆహారంలో భాగంగా మాత్రమే తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మర్చిపోవద్దు. గర్భిణీ స్త్రీలు టమాటాలు తినవచ్చా? టమాటోలో ఫోలేట్ ఉంటుంది. పిండ నాడీ ట్యూబ్ అభివృద్ధికి ఇది చాలా అవసరం. వీటిలోని విటమిన్ సి, పొటాషియం తల్లి, బిడ్డకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. కొంతమందికి టమాటో అంటే ఎలర్జీ వస్తుంది. చర్మంపై దద్దుర్లు రావడమే కాకుండా జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. టమాటోలో మాలిక్, సిట్రిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటాయి. ఇది కడుపు నొప్పిని కలిగిస్తుంది. టమాటోలు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణకోశ సమస్యలు వస్తాయి. అయితే టమాటో తింటే బరువు పెరుగుతారని కొందరు అనుకుంటారు. అయితే అది నిజం కాదు. టమాటోలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. పచ్చి టమాటోలు ఉడికించిన వాటి కంటే మంచివి. వాటిని వండకుండా పచ్చిగా తినడం ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుంది. టమాటోలు తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయనే అపోహ కూడా ఉంది. టమాటోలో ఆక్సలేట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మితంగా తింటే ఎలాంటి రోగాలు దరిచేరవని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ రక్త పరీక్ష ద్వారా క్యాన్సర్‌ను గుర్తించవచ్చు!


కొలొరెక్టల్ క్యాన్సర్ ఇటీవలి సంవత్సరాలలో చాలా సాధారణ వ్యాధి. ఈ క్యాన్సర్లు పెద్దప్రేగు లేదా పురీషనాళంలో ఏర్పడతాయి. కాలక్రమేణా ఆ పాలిప్స్ క్యాన్సర్‌గా మారవచ్చు. స్క్రీనింగ్ పరీక్షలు పాలిప్‌లను గుర్తించగలవు. ఇలా చేస్తే క్యాన్సర్‌గా మారకముందే వాటిని తొలగించవచ్చు. స్క్రీనింగ్ కొలొరెక్టల్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడంలో సహాయపడుతుంది. ఈ ఒక్క రక్తపరీక్షతో కొలొరెక్టల్ క్యాన్సర్ కూడా నిర్ధారణ అవుతుంది. మెడికల్ ఇన్నోవేషన్ పరంగా కొలొరెక్టల్ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోంది. ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించబడింది. ఈ అత్యాధునిక స్క్రీనింగ్ సాధనం లక్షణాలు, ఇది క్యాన్సర్ నివారణ, గుర్తింపును ఎలా ప్రభావితం చేస్తుందో వివరిస్తున్నారు నిపుణులు. కొలొరెక్టల్ క్యాన్సర్ అనేది ఇటీవల పెరుగుతున్న వ్యాధి. ఒక కొత్త రక్త పరీక్ష క్లినికల్ ట్రయల్స్ ద్వారా దాని మ్యాచ్‌ను అందుకుంది. ఈ రక్త-ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష కొలొరెక్టల్ క్యాన్సర్‌కు 100% స్క్రీనింగ్ పరీక్ష. ఇది 83% గుర్తింపు రేటును కలిగి ఉంది. పరీక్ష సాధారణ బ్లడ్ డ్రా ద్వారా



నిర్వహించబడుతుంది. రక్తప్రవాహంలో ప్రసరించే కణితి సంకేతాలను గుర్తించడం ద్వారా ఇది పనిచేస్తుంది. ప్రివెంటివ్ సర్వీసెస్ టాస్క్ ఫోర్స్ నుండి 45 సంవత్సరాల వయస్సులో రొటీన్ కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించడానికి సిఫార్సులు ఉన్నప్పటికీ, అర్హులైన పెద్దలలో గణనీయమైన భాగం సిఫార్సు చేసిన విధంగా స్క్రీనింగ్ చేయించుకోవడంలో విఫలమయ్యారు. ప్రస్తుతం, సమర్థవంతమైన స్క్రీనింగ్ మార్గాలలో మల పరీక్షలు, పెద్దప్రేగు పరీక్షలు కూడా ఉన్నాయి. ఇంకా రక్త పరీక్షల ఆగమనం స్క్రీనింగ్‌కు అడ్డంకులను తగ్గించింది. ఇది వ్యాధి నిర్ధారణను సులభతరం చేస్తుంది. కొలొరెక్టల్ క్యాన్సర్ అంటే ఏమిటి?: కొలొరెక్టల్ క్యాన్సర్ అనేది పెద్దప్రేగు లేదా పురీషనాళంలో ఉద్భవించే కణితి. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం, ఇందులో పెద్ద ప్రేగు, పెద్దప్రేగు, పురీషనాళం ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పెద్దప్రేగు 5 అడుగుల పొడవు గల కండరాల గొట్టం. ఇది పొడవు, అడ్డంగా, సిగ్మోయిడ్ కోలన్‌తో సహా వివిధ విభాగాల గుండా వెళుతుంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు: పెద్దప్రేగు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు ముందుగానే గుర్తించడం, రోగనిర్ధారణ కోసం ముఖ్యమైనవి. ఎందుకంటే అది ప్రజల ప్రాణాలను కాపాడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ పెద్దప్రేగు, పురీషనాళాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది క్యాన్సర్ అత్యంత సాధారణ రకాల్లో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ సంబంధిత మరణాలకు ఇది రెండవ ప్రధాన కారణం. ఈ వ్యాధి ప్రధాన లక్షణాలు నిరంతర విరేచనాలు, మలబద్ధకం లేదా వదులుగా ఉండే మలం, మల రక్తస్రావం, కడుపు నొప్పి, అధిక బరువు తగ్గడం, దీర్ఘకాలిక అలసట వంటి కారణాలు ఉండవచ్చు.

## పచ్చి క్యారెట్ తింటే పిచ్చెక్కించే బెనిఫిట్స్.. 1, 2 కాదు

క్యారెట్‌లను ఉడికించి కాకుండా పచ్చిగా తింటే శరీరానికి కావల్సినంత పోషకాలు అందుతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా క్యారెట్ మహిళలకు మేలు చేస్తుందని అంటున్నారు. కాబట్టి పచ్చి క్యారెట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం పదండి పచ్చి క్యారెట్లు తింటే.. శరీరంలో ఈస్ట్రోజెన్ ఉత్పత్తి కంట్రోల్‌లో ఉంటుంది. వాస్తవానికి, అదనపు ఈస్ట్రోజెన్ మెటిమలు, ఒత్తిడి సహా ఇతర హార్మోన్ల అసమతుల్యతలకు కారణమవుతుంది. ఈ సమస్యను నివారించడంలో క్యారెట్ మనకు ఉపయోగపడుతుంది.అలాగే, పచ్చి క్యారెట్లు కడుపులోని చెడు బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్‌లో ప్రత్యేకమైన ఫైబర్స్ ఉంటాయి. జీర్ణక్రియ ప్రక్రియ సాఫీగా జరుగుతుంది. లివర్ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. పచ్చి క్యారెట్లు శరీరంలోని చెడు బ్యాక్టీరియా, ఎండోటాక్సిన్,



ఈస్ట్రోజెన్‌లను నియంత్రిస్తాయి. రోజుకు ఒక పచ్చి క్యారెట్ తినడం వల్ల కార్టిసాల్, ఎండోటాక్సిన్, ఈస్ట్రోజెన్ అధిక స్థాయిలో ఏర్పడకుండా అడ్డుకట్ట. ఎండోటాక్సిన్‌లను నిలువరించడంలో క్యారెట్ అద్భుతంలా పనిచేస్తుంది. క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, 4 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రోజుకు కనీసం 700 నుండి 900 మైక్రోగ్రాముల విటమిన్ అవసరం. ఒక పచ్చి క్యారెట్ తినడం వల్ల తగినంత విటమిన్ ఎ అందుతుందని పేర్కొంది. క్యారెట్‌లో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, పచ్చి క్యారెట్‌లను తినడం వల్ల మొటిమలు, మచ్చలను నివారించవచ్చు. విటమిన్ ఎ థైరాయిడ్ పనితీరుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. క్యారెట్‌లో విటమిన్ ఎ దండిగా ఉంటుంది. కాబట్టి హైపోథైరాయిడిజం ఉన్నవారికి క్యారెట్ ఒక వరమని చెప్పాలి. పచ్చి క్యారెట్ తింటే.. కంటి చూపును పదును అవుతుంది. రక్తపోటును తగ్గుతుంది. ప్రోటీన్‌ను పెంచడం, శక్తిని పెంచడం, ఎముకలను బలోపేతం చేయడం వంటి అనేక ప్రయోజనాలను చేకూరుతాయి. క్యారెట్‌లో క్యాలరీలు తక్కువగా, ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గుతారు. ఇది అనవసర కొవ్వును తగ్గిస్తుంది.

# తక్కువ రక్తపోటు యమ డేంజర్!

### బీపీ పడిపోయినప్పుడు వెంటనే ఇలా చేయండి..




నేటి జీవనశైలి కారణంగా దాదాపు ప్రతి ఇంట్లో రక్తపోటు సమస్యతో బాధపడేవారు ఉన్నారు. అధిక రక్తపోటు మాత్రమే కాదు తక్కువ రక్తపోటు కూడా ఆరోగ్యానికి హానికరం.లో బీపీ కారణంగా అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి మీరు ఆరోగ్యంగా ఉండాలంటే రక్తపోటును సాధారణంగా ఉంచుకోవడం చాలా అవసరం. సాధారణ రక్తపోటు 120/80. కానీ 90/60కి పడిపోయిందంటే వెంటనే వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ రక్తపోటు సమస్యను హైపోటెన్షన్ అంటారు. దీనివల్ల గుండె, మెదడు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు ప్రభావితమవుతాయి. కాబట్టి రక్తపోటు అదుపులో ఉండేందుకు, తక్కువ రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ కింది ఆహారాలను తీసుకోవాలి.



అవేంటో తెలుసుకుందాం..కాఫీ – మీరు ఎక్కువసేపు ఆహారం తినకపోతే, వెంటనే రక్తపోటు పడిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో కాఫీ తాగాలి. ఎందుకంటే ఇందులో ఉండే కెఫిన్ రక్తపోటును సాధారణీకరిస్తుంది. ఉప్పు – తక్కువ రక్తపోటుతో బాధపడేవారు తప్పనిసరిగా ఉప్పు తినాలి. ఉప్పు కలిపిన నీరు త్రాగవచ్చు. నిమ్మకాయ రసంలో ఉప్పు కలిపి కూడా తాగొచ్చు. అలాగే శరీరంలో రక్తపోటును నియంత్రించడంలో బాదం సహాయపడుతుందని చాలా మందికి తెలియదు. రోజువారీ ఆహారంలో 4–5 బాదంపప్పులను చేర్చుకుంటే రక్తపోటు సక్రమంగా ఉంటుంది. బాదంపప్పును నానబెట్టి కూడా తినవచ్చు. ఎల్లప్పుడూ పుష్కలంగా నీరు తాగాలి. శరీర నిర్జలీకరణం రక్తపోటును తగ్గిస్తుంది. సాధారణంగా రోజుకు కనీసం 2–3 లీటర్ల నీరు త్రాగాలని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. సరిపడా నీళ్లు తాగడం వల్ల హైడ్రేటెడ్‌గా ఉండొచ్చు.

## గుండె సమస్యలు ఉన్నవారు నెయ్యి, వెన్న తినొచ్చా..?



ఒత్తిడితో కూడిన జీవనశైలి, ఫాస్ట్‌ఫుడ్, స్మోకింగ్, డ్రింకింగ్ కారణంగా ప్రజలు అధిక రక్తపోటు, పక్షవాతం, గుండె జబ్బుల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వయస్సు మీదపడినవారిలో మాత్రమే కాదు యువతలో కూడా ఈ తరహా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె రోగులు తమ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకుంటే, ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. మనం తినే ఆహారంలో పెద్ద మొత్తంలో కొవ్వు ఉంటే కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుంది. హృద్రోగులు నెయ్యి లేదా వెన్న తినడం తగ్గిస్తే బెటర్ అన్నది నిపుణుల వెర్షన్. ఎందుకంటే నెయ్యి లేదా వెన్నలో కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. చాలా మంది హృద్రోగులు తమ డైట్‌లో నెయ్యి లేదా వెన్న లేకుండా జాగ్రత్త పడతారు. ఈ విషయంలో నిపుణులు ఏం సలహాలు ఇస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. హృద్రోగులు ఇంట్లో తయారుచేసిన వెన్న లేదా నెయ్యిని తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చుట. అలానే జున్ను, బీన్స్, కూరగాయలు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను తినొచ్చుట. చక్కెర, ఉప్పు అధికంగా ఉన్న ఆహారాన్ని అవాయిడ్ చేయడం బెటర్ అని చెబుతున్నారు. మీ ఆహారంలో తృణధాన్యాలు ఉండేలా చూసుకోవడం చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. అలాగే నీళ్లు ఎక్కువగా తాగాలి. సరైన సమయంలో ఆహారం తినడం, టైమ్ పడుకోవడం వంటి అలావాట్లు పాటించండి. అలాగే మద్యపానానికి దూరంగా ఉండటం మంచిది. రక్తపోటును క్రమం తప్పకుండా చెక్ చేసుకోండి..


## అరటిపండు, బొప్పాయి కలిపి తింటే అనారోగ్యానికి గురవుతారా..? ఇదిగో క్లారిటీ



మన ఆరోగ్యానికి పండ్లు చాలా అవసరం. పండ్ల ద్వారా ప్రోటీన్, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి అందుతాయి. అందుకే డైలీ ఫ్రూట్స్ తినమని డాక్టర్లు చెబుతుంటారు. కొంతమంది వివిధ రకాల పండ్లను సలాడ్ రూపంలో తినడానికి ఇష్టపడతారు. అరటిపండు, బొప్పాయి కలిపి తినడాన్ని చాలామంది ఇష్టపడతారు. అయితే ఈ 2 ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తెలుసుకుందాం పదండి.. అరటిపండు, బొప్పాయి కలిపి తింటే ఆరోగ్యానికి మంచిదా, చెడ్డదా అనే ప్రశ్నకు సమాధానం మన జీర్ణవ్యవస్థపై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అరటి, బొప్పాయి రెండు విభిన్న స్వభావం కలిగిన పండ్లు కాబట్టి, వాటిని కలిపి తినడం వల్ల ఆరోగ్యంలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి ఇలా తినకపోవడమే మంచిదని అంటున్నారు. అరటిపండు, బొప్పాయి కలిపి తింటే వాంతులు, తలనొప్పి, వికారం, ఎసిడిటీ, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అలర్జీ వంటి సమస్యలు వస్తాయట. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఈ పండ్ల కాంబినేషన్ తినడం వల్ల సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందట. బొప్పాయి, అరటిపండు కలిపి తింటే కడుపు నొప్పికి కూడా కారణం కావచ్చు. కాగా కామెర్లు బాధపడుతున్నవారు బొప్పాయి తినకూడదని కూడా డాక్టర్లు సలహా ఇస్తున్నారు. ఇందులోని పపైన్, బీటా కెరోటిన్ కామెర్లు సమస్యను పెంచుతుందని చెబుతున్నారు. ఇక శరీరంలో పొటాషియం అధిక స్థాయిలో ఉంటే అరటిపండ్లను తినకూడదు. ఇది శరీరంలో తీవ్రమైన సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది.

## 30 దాటిన మహిళలు తప్పని సరిగా ఈ పరీక్షలు చేయించుకోవాలి.. వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది

మారిన జీవన విధానంతో కాలంతో పోటీ పడుతూ ఉరుకులు పరుగుల జీవితాన్ని గడపాల్సి వస్తుంది. బిజీ లైఫ్ స్టైల్ కారణంగా ప్రస్తుతం ఎక్కువ మంది తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ముఖ్యంగా పని చేసే మహిళలు తా హీరోగా పనిచేసే మహిళలపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి నుంచి ఆఫీస్ వరకు ప్రతిదానికీ బాధ్యత పురుషుల కంటే స్త్రీలపై కొంచెం అధికంగానే ఉంటుంది. అటువంటి పరిస్థితిలో స్త్రీ తన ఆరోగ్యాన్ని తాను సరిగ్గా చూసుకోలేకపోతుంది. చిన్న చిన్న అజాగ్రత్తలే అనేక పెద్ద ఇబ్బందులను కలిగిస్థాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం మహిళలు ఖచ్చితంగా 30 ఏళ్లు దాటిన తర్వాత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. శరీరాన్ని పరీక్షించడం ద్వారా మధుమేహం, క్యాన్సర్ ,గుండె జబ్బులతో సహా అనేక ప్రమాద కర వ్యాధుల గురించి తెలుసుకోవచ్చు. అంతేకాదు ఇలా పరీక్షలు చేయించుకోవడం వలన ఏదైనా ప్రమాదకరమైన వ్యాధి లక్షణాలు కనిపిస్తే ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే ఆ వ్యాధి నిర్మూలించబడుతుడ్ని. ఈ నేపథ్యంలో 30 దాటిన మహిళలు ఎలాంటి ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలో ఈ రోజు తెలుసుకుందాం. **క్యాన్సర్ పరీక్ష** : 35 ఏళ్లు వచ్చిన మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. క్యాన్సర్ మొదటి దశలో బయటపడదు. కనుక మహిళలు తప్పనిసరిగా జన్యు పరీక్ష , పరీక్ష చేయించుకోవాలి. :కంప్లీట్ బ్లడ్ కౌంట్ అంటే పరీక్ష చేయించుకోవడం కూడా అవసరం. ఈ పరీక్ష సహాయంతో శరీరంలో ఇన్ఫెక్షన్, రక్తహీనత, హిమోగ్లోబిన్ సహా అనేక ఇతర వ్యాధులను గుర్తించవచ్చు. **థైరాయిడ్ పరీక్ష:** భారతదేశంలో థైరాయిడ్ రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. మహిళలు 30 సంవత్సరాల వయస్సు దాటిన వెంటనే థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలి. థైరాయిడ్ లక్షణాలు హార్మోన్లలో మార్పులు, బరువు పెరగడం, క్రమరహిత పీరియడ్స్ వంటి సమస్యలను కలిగి ఉంటాయి. **లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష:** జంక్ ఫుడ్, జీవనశైలిలో మార్పుల కారణంగా గుండె జబ్బులు కూడా పెరుగుతున్నాయి.కనుక లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి.ఈపరీక్ష సహాయంతో హైపర్ కొలెస్టెరోలేమియా, హైపర్ కార్డియోమయోపతి వంటి ప్రమాదకరమైన సమస్యలను సకాలంలో గుర్తించవచ్చు. **మధుమేహం:** మధుమేహ వ్యాధి కూడా వేగంగా పెరుగుతోంది. భారతదేశంలో80లక్షల మందికి పైగా మహిళలు బ్లడ్ షుగర్‌తోబాధపడుతున్నారు.అటువంటి పరిస్థితిలో,రక్తంలోగ్లూకోజ్‌స్థాయిలను పరీక్షించుకోండి.



# పీకల్లోతు కష్టాల్లో టీమిండియా



86 పరుగులకే 4 వికెట్లకు కోల్పోయిన భారత్ న్యూజిలాండ్‌తో మూడో టెస్ట్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ కష్టాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పేలవ బ్యాటింగ్‌తో సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లోనే అదే తడబాటు కొనసాగిస్తోంది. 8 బంతులు.. 6 పరుగుల వ్యవధిలో టీమిండియా మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 19 ఓవర్లలో 4 వికెట్లకు 86 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(18), యశస్వి జైస్వాల్(30), నైట్ వాచ్ మ్యాన్ మహమ్మద్ సిరాజ్(0), విరాట్ కోహ్లీ(4) దారుణంగా విఫలమయ్యారు. క్రీజులో శుభ్‌మన్ గిల్(38 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 31 బ్యాటింగ్)తో పాటు రిషభ్ పంత్( 1 బ్యాటింగ్) ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ ఓ వికెట్ పడగొట్టాడు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(5/65), వాషింగ్టన్ సుందర్(4/81) న్యూజిలాండ్ పతనాన్ని శాసించగా.. ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు. రవీంద్ర జడేజా(5/65) ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అతనికి తోడుగా వాషింగ్టన్ సుందర్(4/81) నాలుగు వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత పేసర్ ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ డెవాన్ కాన్వే(4)ను ఆకాశ్ దీప్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్‌తో మరో ఓపెనర్ టామ్ లాథమ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని వాషింగ్టన్ సుందర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ కాసేపటికే క్రీజులోకి వచ్చిన రచిన్ రవీంద్ర(5)ను కూడా సుందర్ క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్ చేర్చాడు. దాంతో 72 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కివీస్ కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్, డారిల్ మిచెల్ పూర్తిగా డిఫెన్స్‌కు పరిమితమయ్యారు. దాంతో కివీస్ 92/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో ఈ జోడీ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడుతూ.. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. ఈ క్రమంలో విల్ యంగ్ 94 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో డారిల్ మిచెల్ సైతం సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీని రవీంద్ర జడేజా విడదీసాడు. విల్ యంగ్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి నాలుగో వికెట్‌కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. అదే ఓవర్‌లో టామ్ బ్లండెల్(0)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేసి డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటి గ్లేన్ ఫిలిప్స్(7) కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు డారిల్ మిచెల్ 90 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక న్యూజిలాండ్ 192/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే ఇష్ సోదీ(7)ని జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. సెంచరీ దిశగా సాగిన డారిల్ మిచెల్‌ను సుందర్ పెవిలియన్ చేర్చాడు. మ్యాట్ హెన్రీ(7)ని క్లీన్ బౌల్డ్ చేసిన జడేజా ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. ఆజాజ్ పటేల్(1)ను సుందర్ ఔట్ చేసి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

# తెలుగువాడిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకే ఆడాలనుకున్నా

## యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి



తెలుగువాడిగా తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకే ఆడాలనుకున్నానని యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తెలిపాడు. ఈ క్రమంలోనే రూ. 6 కోట్ల తక్కువ రిటెన్షన్‌కు ఒప్పుకున్నానన్నాడు. ఇతర జట్ల నుంచి మంచి ఆఫర్స్ వచ్చినా.. కెరీర్ ఆరంభంలో తనపై నమ్మకం ఉంచి అవకాశాలు ఇచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడాలనుకున్నానని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ జాబితాను సన్‌రైజర్స్ హైదరాబాద్ గురువారం ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే విధ్వంసకర వికెట్ కీపర్ హెన్రీచ్ క్లాసెన్‌తో పాటు కెప్టెన్ ప్యాట్ కమిన్స్, విధ్వంసకర ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిలను సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్ చేసుకుంది. హెన్రీచ్ క్లాసెన్‌ను రూ. 23 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ.. ప్యాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను రూ. 14 కోట్లకు అట్టిపెట్టుకుంది. సంచలన ప్రదర్శనతో టీమిండియా స్టార్‌గా ఎదిగిన నితీష్ కుమార్ రెడ్డిని మాత్రం రూ. 6 కోట్లకే రిటైన్ చేసుకుంది. నితీష్ కుమార్ రెడ్డి వేలంలోకి వచ్చి ఉంటే సునాయసంగా రూ. 10 కోట్లకు పైగా పలికేవాడు. కానీ అతను రూ. 6 కోట్ల రిటెన్షన్‌కు ఒప్పుకోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. తక్కువ ధర రిటెన్షన్‌కు ఒప్పుకోవడానికి గల కారణాన్ని నితీష్ కుమార్ రెడ్డి తాజాగా వెల్లడించాడు. ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ అందించిన అవకాశాలు.. ఆ జట్టు అభిమానుల అండతోనే తాను ఈ స్థాయికి చేరానని తెలిపాడు. వారిని మరింత అలరించేందుకే తక్కువ ధర అయినా రిటెన్షన్‌కు ఒప్పుకున్నానని వివరించాడు.'సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడటం నాకెంతో గర్వకారణం. తెలుగు మాట్లాడే వ్యక్తిగా.. నేను నా ప్రాంతానికి ప్రాతినిథ్యం వహించడం, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడటం గొప్పగా భావిస్తాను. ప్రైజ్ ట్యాగ్ నాకు అనవసరం. నా ఫోకస్ అంతా అత్యుత్తమ ప్రదర్శనతో జట్టును గెలిపించడంపైనే ఉంది. ఇతర ఫ్రాంచైజీల నుంచి నాకు చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ ఇతర ఫ్రాంచైజీలకు ఆడాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మాత్రమే ఆడాలనుకున్నాను. నాపై నమ్మకం ఉంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ అవకాశాలు ఇచ్చింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోని తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత నాపై ఉంది.'అని నితీష్ కుమార్ రెడ్డి చెప్పకొచ్చాడు.

# విపరీతమైన టి20 క్రికెట్ షెడ్యూల్ వల్ల ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడి

## బెంగళూరు, పూణేలో అందుకే ఓడిపోయాం: టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ సంచలన వ్యాఖ్యలు



బెంగళూరు, పూణే టెస్టులలో టీమిండియా ఓడిపోవడం పట్ల గౌతమ్ గంభీర్ తొలిసారిగా నోరు విప్పాడు. వరుసగా రెండు టెస్టులలో ఓడిపోవడం వెనుక ఉన్న కారణాలు వెల్లడించాడు..' విపరీతమైన టి20 క్రికెట్ షెడ్యూల్ వల్ల ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. వారు అలుపు అనేది లేకుండా క్రికెట్ ఆడుతున్నారు. అది అంతిమంగా ఆటగాళ్లపై ప్రభావం చూపించింది. టెస్ట్ క్రికెట్ లో భారత ఆటగాళ్లు ప్రతిభ చూపించకపోవడానికి ప్రధాన కారణం అదే. ప్రపంచ వ్యాప్తంగా టి20 క్రికెట్ కు విపరీతమైన ఆదరణ పెరిగింది. దీంతో ఆటగాళ్లు కూడా ఒకింత సందేహంలో కూరుకుపోయారు. ఫలితంగా వారు టెస్ట్ క్రికెట్ ఆడలేక పోతున్నారు. దూకుడుగా ఆడే క్రమంలో వికెట్ కాపాడుకునేందుకు ప్రయత్నించడం లేదు. అయితే ఇది మంచి పరిణామం కాదు. త్వరలో భారత ఆటగాళ్లకు వికెట్ కాపాడుకోవడం ఎలాగో అర్థమవుతుంది. ఇకపై ఆటగాళ్లు దూకుడుగా కాకుండా, సంయమనంతో ఆడతారని భావిస్తున్నా. కష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు బ్యాటర్లు దూకుడు తగ్గించుకోవాలి. నిదానంగా ఆడేందుకు ప్రయత్నించాలి. అప్పుడే జట్టుకు విజయావకాశాలు ఉంటాయని" గౌతమ్ గంభీర్ వ్యాఖ్యానించాడు.స్పిన్ బౌలింగ్ ను ఎదుర్కోవడంలో భారతీయ బ్యాటర్లు తేలిపోతున్నారు. ఇటీవల పూణే టెస్టులో అది తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ముంబై టెస్ట్ ప్రారంభానికి ముందు గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో సుమారు 30ం స్పిన్ బౌలర్లతో బౌలింగ్ చేయించారు.. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి వారు రోజంతా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు.. బంతిని విభిన్న ప్రదేశాలలో వేస్తూ బ్యాటర్లకు కఠినమైన సవాళ్లు విసిరారు. అయితే విరాట్, రోహిత్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడంతో గౌతమ్ గంభీర్ సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేశాడు. ఇక ప్రస్తుతం ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఐదు వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. విల్ యంగ్ 71, మిచెల్ 50లి టాప్ స్కోరర్లుగా నిలిచారు. వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా చెరో రెండు వికెట్లు పడగొట్టాడు. ఆకాష్ దీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ముంబై మైదానాన్ని కూడా స్పిన్ వికెట్ కు అనుకూలంగా రూపొందించడంతో.. స్పిన్ బౌలర్లే వికెట్లు పడగొట్టారు. అయితే న్యూజిలాండ్ ఆటగాళ్లు మిచెల్, యంగ్ దూకుడుగా ఆడటంతో న్యూజిలాండ్ మెరుగైన స్కోర్ చేసింది. ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్ నిప్పులు చెరిగే విధంగా బౌలింగ్ చేస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్ లోనూ రవిచంద్రన్ అశ్విన్ తేలిపోయాడు. పెద్దగా ప్రభావం చూపించలేకపోతున్నాడు.

# స్పోర్ట్స్

## రిటెయిన్‌తో కోటీశ్వరులుగా మారిన టీమిండియా క్రికెటర్లు

ఐపీఎల్ 2025 కోసం తాము రిటెయిన్ చేసుకున్న క్రికెటర్లను పది ఫ్రాంచైజ్‌లు ప్రకటించాయి. ఈ రిటెయిన్‌లో రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, సిరాజ్‌తో పాటు పలువురు స్టార్ క్రికెటర్లకు ఫ్రాంచైజ్‌లు షాకిచ్చాయి. వారిని వదిలిపెట్టాయి. మరోవైపు అంచనాలకు మించి ఐపీఎల్‌లో రాణించిన కొందరు యంగ్ క్రికెటర్లను కోట్ల రూపాయలకు ఐపీఎల్ ఫ్రాంచైజ్‌లు రిటెయిన్ చేసుకోవడం ఆసక్తికరంగా మారింది. వికెట్ కీపర్ కమ్ హిట్టర్ ధ్రువ్ జురేల్‌ను రాజస్థాన్ రాయల్స్ పద్నాలుగు కోట్లకు రిటెయిన్ చేసుకున్నది. గత సీజన్‌లో అన్ క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలో దిగిన ధ్రువ్ జురేల్‌ను ఐపీఎల్ వేలంలో కేవలం ఇరవై లక్షలకే రాజస్థాన్ రాయల్స్ దక్కించుకున్నది. ఈ సారి ఏకంగా అతడి కోసం పద్నాలుగు కోట్లు వెచ్చించింది. స్పీడ్‌స్టార్ మయాంక్ యాదవ్ రిటెయిన్ లో ఏకంగా పదకొండు కోట్లు పలికాడు. గత ఏడాది ఐపీఎల్‌లో అతడి ధర కేవలం ఇరవై లక్షలే కావడం గమనార్హం. ఈ సారి లక్నో టీమ్ ఈ యంగ్ క్రికెటర్ కోసం కోట్లు కుమ్మరించింది.రజత్ పాటిదార్‌కు లక్కీ ఛాన్స్... మ్యాక్స్‌వెల్, డుప్లెసిస్, కార్తిక్ లాంటి హిట్టర్లను వదులుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అనూహ్యంగా రజత్ పాటిదార్‌ను రిటెయిన్ చేసుకున్నది. గత సీజన్‌లో ఇరవై లక్షలు పలికిన రజత్ పాటిదార్ ఈ సారి బంపర్ ఆఫర్ కొట్టేశాడు. ఏకంగా పదకొండు కోట్లు కొట్టేశాడు.ఐపీఎల్ 2025లో మోస్ట్ లక్కీయెస్ట్ క్రికెటర్‌గా రింకు సింగ్ నిలవనున్నాడు. అతడిని పద్నాలుగు కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటెయిన్ చేసుకున్నది. తన ధర కంటే దాదాపు 30 రెట్లు ఎక్కువకే రింకూ సింగ్ కు దక్కాయి. గత సీజన్‌లో రింకూ సింగ్ కోసం కేకేఆర్ కేవలం 55 లక్షలు మాత్రమే వెచ్చించింది. టీమిండియాలోకి అరంగేట్రం చేయడంలో క్యాప్‌డ్ ప్లేయర్‌గా మారిన అతడు రిటెయిన్‌లో జాక్‌పాట్ కొట్టేశాడు.వికెట్ కీపర్ ట్రింటన్ స్టబ్స్ గత సీజన్‌లో కేవలం యాభై లక్షలకు అమ్ముడుపోగా...ఈ సారి ఢిల్లీ 10 కోట్లకు ఈ హిట్టర్‌ను రిటెయిన్ చేసుకోవడం గమనార్హం. తెలుగు క్రికెటర్ నితీష్ రెడ్డి గత సీజన్‌లో ఇరవై లక్షలు ధర పలకగా...ఈ సారి అరు కోట్లకు సన్ రైజర్స్ అతడిని కొన్నది. సాయిసుదర్శన్‌ను 8.5 కోట్లకు (గత ఐపీఎల్‌లో 20 లక్షలు) గుజరాత్ టైటాన్స్ తిరిగి సొంతం చేసుకున్నది. శశాంక్ సింగ్‌ను 5.5 కోట్లకు తమతోనే పంజాబ్ కింగ్స్ అట్టిపెట్టుకున్నది.

## చరిత్ర సృష్టించిన జడేజా!



వాంఖడే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన అయిదో ఆటగాడిగా చరిత్రకెక్కాడు. ఇషాంత్ శర్మ, జహీర్ ఖాన్‌లను 311 వికెట్ల టెస్టు రికార్డును అధిగమించాడు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టి ఈ ఘనత సాధించాడు. అత్యధిక వికెట్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో అనిల్ కుంబ్లే (619 వికెట్లు-132 టెస్టులు), రవిచంద్రన్ అశ్విన్ (533 వికెట్లు- 105 టెస్టులు), కపిల్ దేవ్ (434 వికెట్లు- 131 టెస్టులు), హర్భజన్ సింగ్ (417 వికెట్లు- 103 టెస్టులు), రవీంద్ర జడేజా (314 వికెట్లు- 77 టెస్టులు) టాప్-5లో ఉన్నారు. జహీర్ ఖాన్ 92 టెస్టుల్లో 311 వికెట్లు సాధించగా, ఇషాంత్ శర్మ 105 టెస్టుల్లో ఈ మార్క్‌ను అందుకున్నాడు. కాగా, టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లను సాధించడం జడేజాకు 14వ సారి. జడేజాతో పాటు వాషింగ్టన్ సుందర్ కూడా నాలుగు వికెట్లతో చెలరేగడంతో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 235 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ (82బీ 129 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు), విల్ యంగ్ (71బీ 138 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలు సాధించారు. కెప్టెన్ టామ్ లాథమ్ (28బీ 44 బంతుల్లో, 3 ఫోర్లు), గ్లెన్ ఫిలిప్స్ (17బీ 28 బంతుల్లో, 1 ఫోర్) పరుగులు చేశారు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. డెవాన్ కాన్వే (4)ను ఆకాశ్ దీప్ ఔట్ చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన విల్ యంగ్‌తో కలిసి టామ్ లాథమ్ ఇన్నింగ్స్ చక్కదిద్దాలని ప్రయత్నించాడు. కానీ వీరిద్దరి 44 పరుగుల భాగస్వామ్యానికి సుందర్ తెరదించాడు. ఆ తర్వాత వచ్చిన రచిన్ రవీంద్రను సుందర్ బోల్తాకొట్టించాడు. అనంతరం వికెట్ల వేటను జడేజా మొదలుపెట్టాడు.ఒకే ఓవర్‌లో రెండు వికెట్లను రెండు సందర్భాల్లో తీసి న్యూజిలాండ్‌ను జడ్డూ కోలుకోలేని దెబ్బతీశాడు.

## వెస్టిండీస్ చేతిలో ఇంగ్లండ్ ఘోర పరాజయం




విండీస్ సంచలన విజయం సాధించింది. లియామ్ లివింగ్‌స్టన్, ఫిల్ సాల్ట్, విల్ జాక్స్, సామ్ కర్రన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్ లాంటి స్టార్ ఆటగాళ్లతో పటిష్టంగా ఉన్న ఇంగ్లండ్‌ను ఆతిథ్య జట్టు చావుదెబ్బ తీసింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 8 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.మొదటి వన్డేలో టాస్ నెగ్గిన వెస్టిండీస్ తొలుత బౌలింగ్ చేయాలని డిసైడ్ అయింది. కెప్టెన్ షై హోప్ నిర్ణయం సరైనదేనని ఆ జట్టు బౌలర్లు నిరూపించారు. పేసర్లు మాథ్యూ ఫోర్డ్ (2/48), జేడెన్ సీల్స్ (2/22), అల్జారీ జోసెఫ్ (2/46) చెలరేగి బౌలింగ్ చేశారు. వీళ్ల దెబ్బకు 93 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది ఇంగ్లండ్. ఆ తర్వాత సారథి లివింగ్‌స్టన్ (48), సామ్ కర్రన్ (37) కాసేపు పోరాడారు. కానీ స్పిన్నర్ గుడకేష్ మోతీ (4/41) ఎంట్రీతో సీన్ పూర్తిగా మారిపోయింది. వరుసగా వికెట్లు తీస్తూ పోయాడతను. లివింగ్‌స్టన్, కర్రన్‌తో పాటు మోస్లీ, ఓవర్టన్‌ను ఔట్ చేసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. విండీస్ బౌలర్ల దెబ్బకు పర్యాటక జట్టు 45.1 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌట్ అయింది.కష్టసాధ్యం కాని లక్ష్యంతో ఛేజింగ్ స్టార్ట్ చేసిన వెస్టిండీస్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడుతూ వచ్చింది. బ్రెండన్ కింగ్ (30) అండతో చెలరేగిపోయాడు ఎవిన్ లూయిస్ (69 బంతుల్లో 94). వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీ లైన్ దాటిస్తూ పోయాడు. 5 ఫోర్లు, 8 భారీ సిక్సులతో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఆ తర్వాత ఇద్దరు ఓపెనర్లు స్వల్ప వ్యవధిలో వెనుదిరిగినా.. కీసీ కార్టీ (19 నాటౌట్), కెప్టెన్ హోప్ (6 నాటౌట్) మిగిలిన పనిని పూర్తి చేశారు. కాగా, ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్ వెన్ను విరిచిన స్పిన్నర్ మోతీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



## వారికి థాంక్స్ చెప్పాలి!

కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న ఎన్నో తిరస్కారాలు తనలో పట్టుదలను పెంచాయని, వాటన్నింటినీ ఛాలెంజ్‌గా తీసుకొని పనిచేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పింది కథానాయిక మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ భామ ఇండస్ట్రీలో తన తొలినాటి రోజుల్ని గుర్తుచేసుకుంది.'ఆడిషన్స్‌కు వెళ్లిన చాలా సందర్భాల్లో నేను నటనకు పనికిరానని చెప్పేవారు. ఆ మాటలు నాలో పట్టుదలను పెంచాయి. ఎలాగైనా సరే సినీ రంగంలో రాణించాలనుకున్నా. ప్రతి రోజు కొత్త విషయాలను తెలుసుకుంటూ నా నటనను మెరుగుపరచుకున్నా. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ స్థాయికి వచ్చాను. నన్ను తిరస్కరించిన వారికి కృతజ్ఞతలు చెప్పాలి. వారి వల్లే మరింత పట్టుదలతో కెరీర్‌ను తీర్చిదిద్దుకున్నా' అని మృణాల్ ఠాకూర్ చెప్పింది. పాత్రలో పరకాయ ప్రవేశం చేసినప్పుడు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటామని, 'సీతారామం' చిత్రంలో సీతామహాలక్ష్మి పాత్రను ప్రాణం పెట్టి చేశానని, అందుకే ఆ క్యారెక్టర్ ఇప్పటికీ గుర్తుండిపోయిందని ఈ భామ చెప్పుకొచ్చింది. ఆమె విజయ్ దేవరకొండ సరసన నటించిన తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది.




## సంక్రాంతికి టపాసులు పేలుద్దాం

తిరుమల : 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' చిత్రాల సక్సెస్ తర్వాత విక్టరీ వెంకటేశ్ – దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే పేరు ఖరారు చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసి, 2025లో సంక్రాంతి పండుగకు సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అని తెలిపారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిల్ రావిపూడి వెంకటేశ్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2 చిత్రం 2019 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చింది. తదుపరి సరిలేరు నీకెవ్వరూ' చిత్రాన్ని 2020 సంక్రాంతికి విడుదల చేశారు. మూడేళ్ల తర్వాత మళ్లీ ఆయన చిత్రం సంక్రాంతికి రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేశారు. "ప్రేక్షకుల ఆశీస్సులు, సపోర్ట్‌తో మరోసారి సంక్రాంతి రాబోతున్నాం. ఈసారి సంక్రాంతికి మరింత థ్రిల్, ఫన్‌ను అందించబోతున్నాం. ఈ సారి నవ్వుల టపాసులు సంక్రాంతికి పేలుద్దాం" అని పేర్కొన్నారు.



## 45 కోట్ల కొత్త ఇంటికి మారుతున్న స్టార్ హీరోయిన్

కొన్ని వరస డిజాస్టర్లతో పూజా హెగ్డే కెరీర్ రేస్ ముగిసింది అనుకుంటుండగానే, అటు ఉత్తరాది, ఇటు దక్షిణాది రెండు చోట్లా అవకాశాల పరంగా పుంజుకుంటున్న తీరు ఆశ్చర్యం కలిగించింది. పూజా వరస చిత్రాలకు సంతకాలు చేసింది. భారీగా అడ్వాన్సులు పారితోషికాలు అందుకుంటోంది. అంతేకాదు బ్యాక్ టు బ్యాక్ రిలీజ్‌లతో ఈ ఏడాది అభిమానులను అలరించనుంది. ఇప్పుడు షాహిద్ సరసన దేవా లాంటి క్రేజీ చిత్రంలో నటిస్తోంది. ఈ బిజీ సమయంలోనే పూజా హెగ్డే తన కొత్త ఇంట్లోకి మారబోతున్నారని తెలిసింది. సముద్రానికి ఎదురుగా ఉన్న 4,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న అపార్ట్ మెంట్ లోకి దిగుతోంది. దీని ఖరీదు 45 కోట్లు. ఈ కొత్త ఆస్తి ముంబైలోని బాంద్రా ప్రాంతంలో ఉంది. బాంద్రా అనగానే బాలీవుడ్ అగ్ర తారలంతా కొలువుండే చోటు అని వెంటనే గుర్తిస్తారు. అలాంటి చోట తన స్టాటస్ ని చూపించేందుకు పూజా ప్రయత్నిస్తోంది. ఇక ఈ ఇంటికి ఇంటీరియర్ సహా డిజైనింగ్ పరంగా వరల్డ్ క్లాస్ లో వర్కవుట్ చేస్తోందని సమాచారం. ఒక సోర్స్ ప్రకారం..పూజా హెగ్డే 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన సీఫేసింగ్ అపార్ట్ మెంట్ లోకి మారుతున్నారు. అద్భుతమైన విజువల్ బ్యూటీ ఉన్న ఇల్లు ఇది. అన్ని విధాలా సౌకర్యవంతమైన ప్రదేశంలో ఇది ఉంది. అంతకుముందు పూజ గోవాకు వెకేషన్‌కు వెళ్లింది. గోవా నుంచి వరుస ఫోటోషూట్లను ఇన్ స్టాలో షేర్ చేయగా ఇవి.. 26.6 మిలియన్ల మంది ఫాలోవర్స్‌ను అలరించాయి. పూజా ఫుల్ సైడ్ ట్రీట్ అభిమానుల హృదయాలను తాకింది. పూజా కెరీర్ మ్యాటర్ కి వస్తే... షాహిద్ తో దేవా కాకుండా సాంకి అనే చిత్రంతోను బిజీగా ఉంది. మూడు ప్రధాన దక్షిణ భారత సినిమాల్లో నటిస్తోంది.

## సత్యం రాజేశ్..టెనెంట్ ఫ్యామిలీ

సత్యం సినిమాతో అద్భుతమైన కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ నటుడు సత్యం రాజేశ్ ఆ తర్వాత కామెడియన్‌గా తనకంటూ సెపరేట్ ఇమేజ్ సంపాదించుకున్నాడు. ఇక ఈ కామెడియన్ హీరోగా మారిన విషయం తెలిసిందే. గతేడాది 'మా ఊరి పొలిమేర' 2 అంటూ వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు. 'మా ఊరి పొలిమేర'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం బ్లాక్ మేజిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం సత్యం రాజేష్ వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. తాజాగా రాజేష్ నటిస్తున్న తాజా చిత్రం టెనంట్ ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రానికి వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియజేసేలా ఈ ట్రైలర్ సాగింది. ఇక ఈ సినిమాను శ్రీరామనవమి కానుకగా ఏప్రిల్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు.







## దర్శకుడిని పెళ్లాడబోతున్న హీరోయిన్

కోలీవుడ్‌కు చెందిన హీరోయిన్ రవీనా తన ప్రియుడుని పరిచయం చేసింది. ఆయనతో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. పైగా త్వరలోనే ప్రియుడిని పెళ్ళాడనున్నట్టు సూచన ప్రాయంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో ఈ వార్త బాగా వైరల్ అవుతోంది. కోలీవుడ్‌లో డబ్బింగ్ కళాకారిణిగా కెరీర్ ప్రారంభించిన రవీనా.. ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి నటించిన 'లవ్‌టుడే' చిత్రంలో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. రవీనా తల్లి శ్రీజ కూడా సౌత్ ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్టుగా కొనసాగుతున్నారు. ఉదయనిధి స్టాలిన్ హీరోగా వచ్చిన మా మన్నన్ సినిమాలో ఫహద్ ఫాజిల్‌కు భార్యగా నటించి మంచి గుర్తింపును దక్కించుకుంది. అయితే, 'వాలాట్టి' అనే మలయాళ చిత్రానికి దర్శకత్వం వహించిన దేవన్ జయకుమార్ ను రవీనా ప్రేమించింది. ఈ చిత్రానికి డబ్బింగ్ చెప్పే సమయంలో వీరిద్దరు ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని తాజాగా తన ఇన్‌స్టా ఖాతాలో ఫోటో షేర్ చేసి బహిర్గతం చేశారు. వీరిద్దరికి సినీ ప్రముఖులు ముందస్తు శుభాకాంక్షలు చెబుతున్నారు.

## అపజయాల గురించి ఆలోచించను: రష్మిక

వరుస విజయాలు అందుకుంటూ జోష్ మీద ఉన్నారు రష్మిక ఇటీవల 'యానిమల్'లో తన నటనతో మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విజయాలను పెద్దగా పట్టించుకోనన్నారు. దానికి గల కారణాన్ని వివరించారు. నాకంటే అందమైన, తెలివైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వాళ్లు నటనలోనూ ప్రతిభావంతులే. మనల్ని మనం నిరూపించుకునే అవకాశం కొద్దిమందికే వస్తుంది. నాకు అలాంటి అవకాశాలు వచ్చాయి కాబట్టే ఈ స్థానంలో ఉన్నాను. నన్ను గుర్తించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి. కెరీర్‌లో సాధించిన జయాపజయాలను పట్టించుకోకూడదు. ఏ రంగంలోనైనా అవి సాధారణం. ఇటీవలే ఈవిషయాన్ని తెలుసుకున్నాను. మనం చేసే ప్రతీ పనిని ప్రేక్షకులు గమనిస్తారు. ప్రశంసలు, విమర్శలు ఎదురవుతాయి. వాటి గురించి ఆలోచిస్తే మానసికంగా కుంగిపోతాం. జీవితంలో ముందుకుసాగలేం. అందుకే వాటిని పట్టించుకోను అని చెప్పారు. ప్రస్తుతం రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప2'లో నటిస్తున్నారు. అందులో శ్రీవల్లిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'పుష్ప' బాక్సాఫీసు వద్ద అత్యధిక వసూళ్లు రాబట్టడం, అందులోని నటనకుగాను అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు రావడం, దేవిశ్రీ ప్రసాద్‌కు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఈ సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రష్మిక లుక్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com